RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in

తులసి GOLD LOAN
తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ
మీ సొంత బిజినెస్‌కు అద్భుతమైన అవకాశం!
వ్యాపార అవకాశం
తక్కువ పెట్టుబడి
నమ్మకమైన మోడల్
ప్రాంతం
మీ బంగారానికి అత్యధిక రుణం సులభమైన రుణం
తక్షణ రుణం - తక్కువ వడ్డీ పారదర్శక సేవ - సంపూర్ణ భద్రత
సంప్రదించండి | 9247758597, 966688146
Plot No.3-5-943, Shop No. 18, Ground Floor, Opp. Taj Mahal Hotel, Narayanaguda, HYDERABAD-500 029.

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:92 FRIDAY ,SEPTEMBER 11,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :92 శుక్రవారం, సెప్టెంబర్ 11, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సెప్టెంబర్ 12-13 తేదీలలో భారత్ మండపంలో బ్రిక్స్ సదస్సు




**ఈ సమ్మిట్‌కు అధ్యక్షత వహించనున్న ప్రధాని మోదీ**

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఈ కార్యక్రమానికి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం బ్రిక్స్ సదస్సు- 2026కు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. ఈ క్రమంలో దేశ రాజధాని దిల్లీ పోస్టర్లు, కాంతివంతమైన అలంకరణలతో కళకళలాడుతోంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఉన్నత స్థాయి సదస్సుకు అధ్యక్షత వహించనున్నారు. సెప్టెంబరు 12-13న జరగనున్న సమ్మిట్‌లో సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాలు, ఇతర దేశాల నుంచి ఆహ్వానితులైన దేశాధినేతలు, విదేశీ ప్రతినిధులు, అంతర్జాతీయ సంస్థల అధినేతలు, ముఖ్య ప్రముఖులు మిగతా2లో

## భారత్ అమ్ములపొదిలో 190 అణు వార్‌హెడ్లు- శత్రువులకు వణుకే.!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: ప్రస్తుతం 730 కిలోల వెపన్ గ్రేడ్ ప్లుటోనియం ఉన్నట్లు అంచనా- 140 నుంచి 225 వార్‌హెడ్లను తయారు చేయవచ్చని వెల్లడి- భారత్ తన అణ్వాయుధ సామర్థ్యాన్ని క్రమంగా పెంచుకుంటోందన్న అమెరికాభారత్ తన అణ్వాయుధ సామర్థ్యాన్ని క్రమంగా పెంచుకుంటోందని అమెరికా పేర్కొంది. 'ఇండియాస్ న్యూక్లియర్ వెపన్స్- 2026' పేరుతో ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్ డైరెక్టర్ హాన్స్ క్రిస్టెన్సెన్ ఓ కథనం రాశారు. భారత్ వద్ద 190 అణు వార్‌హెడ్లు ఉన్నట్లు అంచనా వేశారు. ఇందులో 160 ఆపరేషనల్ లాంచర్ల కోసం సిద్ధంగా



## సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**అధికారం పోయినా అహంకారం వీడలేదు.. బీఆర్ఎస్‌పై ధ్వజం..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: శాసనసభా ప్రాంగణంలోని కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం (సీఎల్పీ) సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు

## హైదరాబాద్‌లో ఇక మెట్రో, ఆర్టీసీ ఏకీకృత ప్రయాణం.!




**ఒకే పాస్‌తో నగరం దాకా సేవలు - నెలకు రూ.7,500 ప్రతిపాదన..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి :

మహానగర ప్రయాణికులకు ప్రజారవాణాను మరింత సులభతరం చేసేందుకు తెలంగాణ రవాణాశాఖ సరికొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. భాగ్యనగరంలో వేర్వేరుగా ఉన్న రవాణా టికెటింగ్ వ్యవస్థలను అనుసంధానిస్తూ, మెట్రో రైలు మరియు ఆర్టీసీ బస్సుల్లో ఒకే పాస్‌తో ప్రయాణించే వినూత్న 2లో

## పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

**ఇకపై గ్రామాల సొంత ఆదాయం నేరుగా బ్యాంకుల్లోనే జమ మంత్రి సీతక్క**

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభ గురువారం ఆమోదం తెలిపింది. 2



## ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది

- రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్న భట్టి
- ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల కోసం శ్రీశైలం, సాగర్ తదితర రిజర్వాయర్లను పరిశీలిస్తున్నామని వెల్లడి
- విద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందన్న డిప్యూటీ సీఎం 12





**ఏకంగా సెక్రటేరియట్‌లోనే లంచం**

- సచివాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఉద్యోగి
- సీఎంఆర్ఎఫ్ చెక్కు కోసం లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు

12

## గణేశ్ నిమజ్జనానికి జీహెచ్ఎంసీ పక్కా ఏర్పాట్లు

**నగరం అంతటా 47 చోట్ల విగ్రహాల నిమజ్జనం**



తెలంగాణ పత్రిక హైదరాబాద్ ప్రతినిధి: హైదరాబాద్ నగరంలో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా మరియు సురక్షితంగా నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ అన్ని ఏర్పాట్లను వేగవంతం చేసింది. వినాయక చవితి ఉత్సవాల మూడో రోజు నుంచే భారీ విగ్రహాల నిమజ్జనం ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రదేశాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వినాయక మిగతా2లో

## కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద పసుపు నీళ్ల శుద్ధిపై పోలీసుల విచారణ



తెలంగాణ పత్రిక ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ ప్రాంగణంలో పసుపు నీళ్లతో శుద్ధి చేసిన ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. బిఆర్ఎస్ నేతల తీరుపై కాంగ్రెస్ దళిత నేతలు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ పరిసర ప్రాంతాలలో పోలీసులు స్వయంగా




## మాతో అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోండి

**బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల ఫిర్యాదు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి:అసెంబ్లీ గేటు వద్ద తమపై దాడి చేసి, అసభ్యకరంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. మరోవైపు రేపు జాతీయ మహిళా కమిషన్, ఎన్‌హెచ్‌ఆర్‌సీని బీఆర్ఎస్ బృందం కలవనుంది. అసెంబ్లీ సమావేశాల తొలిరోజు మిగతా2లో

## సాక్షాత్తు సీఎం సొంత ఊరిలోనే ఈ దుస్థితా?

**పాతకాలపు కరెంట్ కోతలు పునరావృతమవుతున్నాయని విమర్శ**

**రేవంత్ సొంత గ్రామంలోనే రైతులు విద్యుత్ కోతలతో అల్లాడుతున్నారన్న కేటీఆర్**



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని... కేసీఆర్ హయాంలో లభించిన 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ స్థానంలో మళ్లీ పాతకాలపు కరెంటు కోతలు పునరావృతమవుతున్నాయని మిగతా12లో

## వట్టిపోతున్న బోర్లు.. వాడిపోతున్న పైర్లు! వర్షాభావంతో ఆవేదనలో అన్నదాతలు.!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు తీవ్రరూపం దాల్చడంతో రైతాంగం తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతోంది. ఓవైపు వర్షాధార పంటల సాగును గణనీయంగా తగ్గించినప్పటికీ, బోర్ల ఆధారంగా సాగు చేసిన వరి పంటలు కూడా నీళ్లందక ఎండుముఖం పడుతున్నాయి. భూగర్భ జలాలు దారుణంగా పడిపోవడంతో బోర్లన్నీ వట్టిపోతున్నాయి. కళ్లముందే ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి బావుల్లో పూడిక తీయిస్తూ, కొత్త బోర్లు వేయిస్తున్నా బొట్టు నీరు కూడా పడకపోవడంతో అన్నదాతలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. వచ్చే వారం, పది రోజుల్లో వర్షాలు కురవకపోతే వేసిన పంటలపై ఆశలు వదులుకోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో సాధారణంగా 1.32 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో సాగు నమోదు కావాల్సి ఉండగా, ఈ ఏడాది 1.21 కోట్ల ఎకరాల్లో, అంటే సుమారు 92 శాతం మేరకే సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు నివేదిస్తున్నాయి. మిగతా2లో

# సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేస్తూ, ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**సభలో ప్రతిపక్షం తీరుపై ధ్వజం:**
ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ శాసనసభను సజావుగా సాగనివ్వకుండా తీవ్ర కుట్రలు చేస్తోందని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం పోయినా ఆ పార్టీ నాయకుల్లో అహంకారం తగ్గలేదని దుయ్యబట్టారు. పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను తీవ్రంగా దూషిస్తూ సభను మూడు రోజుల పాటు అడ్డుకున్నారని విమర్శించారు. అధికారులపై అనుచిత వైఖరి ప్రదర్శించడం, మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది పెట్టడం, శాసనసభాపతిని అత్యంత అభ్యంతరకర రీతిలో దూషించడం బీఆర్ఎస్ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. చివరికి నిరసన తెలిపిన ఎస్సీ సెల్ నాయకులు నడిచిన నేలను శుద్ధి చేసి దళితులను అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల ఈ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ సభ్యులను సీఎం ఈ సందర్భంగా అభినందించారు.

**సభకు క్రమం తప్పకుండా హాజరుకావాలి:**
శాసనసభ, శాసనమండలి చర్చల్లో సభ్యులంతా తప్పనిసరిగా పాల్గొనాలని సీఎం సూచించారు. సభలో హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాలని, ప్రజలు ఇచ్చిన హోదాను సరైన రీతిలో వినియోగించుకోకపోతే రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. ప్రజా సమస్యలు, నియోజకవర్గాల అభివృద్ధి అంశాలను సభ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. అలాగే, శాసనసభలో సెంట్రల్ హాల్ ప్రారంభించి దానికి మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టడాన్ని గుర్తుచేశారు.

**సొంత పార్టీ నుంచి ఎదిగిన వారిపై వ్యాఖ్యలు:**
కాంగ్రెస్ పార్టీ ద్వారా గుర్తింపు పొంది, అదే పార్టీకి నష్టం కలిగించాలని కొందరు చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వకపోతే సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి వంటి నాయకులు రాష్ట్ర స్థాయిలో ఎదిగేవారా అని ప్రశ్నించారు. కేటీఆర్ తీవ్ర నిరాశ, ఆక్రోశంతోనే ప్రభుత్వ అధికారులపై దాడులకు దిగుతున్నారని, పోలీసుల్లో కూడా తనకు రేవంత్ రెడ్డే కనిపిస్తున్నట్లు ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు.

**కులగణన మన విజయం -- ఎస్ఐఆర్‌పై అప్రమత్తత:**
రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ప్రక్రియ దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, ఇది తెలంగాణ సాధించిన ఘనత అని సీఎం కొనియాడారు. ఇదే తెలంగాణ నమూనాలో దేశవ్యాప్తంగా కూడా కులగణన చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. మరోవైపు ఎస్?ఐఆర్ పేరుతో ఓటర్ల పేర్లు తొలగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఎమ్మెల్యేలుగా గెలవాలనుకునే ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పరిరక్షణను సీరియస్‌గా తీసుకోవాలని హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల వ్యక్తిగత పనితీరు, ప్రవర్తనే రాబోయే ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయిస్తాయని సభ్యులకు స్పష్టం చేశారు.

# సెప్టెంబర్ 12-13 తేదీలలో భారత్ మండపంలో బ్రిక్స్ సదస్సు

సెప్టెంబరు 12–13న జరగనున్న సమ్మిట్‌లో సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాలు, ఇతర దేశాల నుంచి ఆహ్వానితులైన దేశాధినేతలు, విదేశీ ప్రతినిధులు, అంతర్జాతీయ సంస్థల అధినేతలు, ముఖ్య ప్రముఖులు పాల్గొంటారు. ఈ భేటీకి వచ్చే రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యే అవకాశం ఉంది. సదస్సు ప్రారంభమయ్యే మొదటి రోజే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం అవుతారని తెలుస్తోంది. భారత్ అధ్యక్షతన జరగనున్న ఈ బ్రిక్స్ సమావేశం స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత అనే నాలుగు అంశాల అజెండాగా జరగనుంది. అలాగే బ్రిక్స్ కూటమి అజెండాలో వాతావరణ మార్పులు కూడా ఉన్నాయి. అందుకే ఇంధన పరివర్తన, వాతావరణ స్థితిస్థాపకత, కీలక ఖనిజాలు, వాతావరణ ఆర్థిక సహాయంపై జరిగే చర్చలలో గ్లోబల్ సౌత్ ప్రాధాన్యతలను కేంద్ర స్థానంలో ఉంచాలని భారత్? భావిస్తోంది.
‘బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టైయినబిలిటీ’ అనే థీమ్‌తో ఈ ఏడాది బ్రిక్స్ సమావేశం జరగనుంది. ఈ శిఖరాగ్ర సమావేశానికి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ హాజరుకానున్నారు. ఆయన సెప్టెంబరు 11న భారత ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. కాగా 2025 డిసెంబరులో పుతిన్ భారత్‌లో పర్యటించారు. ఏడాదిలోపే మరోసారి ఇండియా టూర్‌కు ఆయన రావడం గమనార్హం. ఆగస్టు 31న బిష్కెక్‌లో జరిగిన ఎస్‌సీఓ శిఖరాగ్ర సమావేశంలో ఇద్దరు నేతలు కలుసుకున్నప్పుడు ప్రధాని మోదీ స్వయంగా పుతిన్‌ను ఆహ్వానించారు. మరోవైపు, బ్రిక్స్ సదస్సుకు చైనా అధ్యక్షుడు హాజరుకానున్నట్లు సమాచారం. ఆయన సమ్మిట్ మొదలైన రోజే (సెప్టెంబరు 11) ప్రధాని మోదీతో ద్వైపాక్షిక భేటీ జరపనున్నట్లు తెలుస్తోంది. ఆఖరిసారిగా 2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. గత ఏడేళ్లలో జిన్‌పింగ్ మళ్లీ ఇండియా రాలేదు.

**సదస్సుకు హాజరయ్యేది వీరే**
బ్రిక్స్ సమ్మిట్‌కు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా, ఈజిప్టు అధ్యక్షుడు అబ్దుల్ ఫత్తా ఎల్–సీసీ, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, ఇథియోపియా ప్రధాని అబియ్ అహ్మద్, బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో, కజకిస్థాన్ అధ్యక్షుడు కాస్సిమ్ జోమార్ట్ టోకాయెవ్, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, థాయ్‌లాండ్ ప్రధాని అనుటిన్ చార్న్‌విరాకుల్ హాజరుకానున్నారు. అలాగే ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ కూడా ఈ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనే అవకాశం ఉందిఆ అంశాలే అజెండాగా సమావేశం బ్రిక్స్ సమ్మిట్‌లో ఆతిథ్య దేశమైన భారత్ ప్రధానంగా ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై దృష్టిసారించనుంది. సభ్య దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంచడం, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలను తగ్గించడంపై దృష్టి పెట్టనుంది. ప్రపంచ వాణిజ్యంలో ఎదురవుతున్న భౌగోళిక, రాజకీయ సవాళ్ల నేపథ్యంలో సరఫరా గొలుసులను మరింత పటిష్ఠం చేయడం భారత్ అజెండాలో ముఖ్యమైన అంశంగా మారింది.

**టెక్నాలజీ, వాతావరణ పరిస్థితులపైనా**
ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను వేగంగా మార్చుతున్న అంశాల్లో ఒకటిగా ఏఐ ఉంది. అందుకే బ్రిక్స్ సదస్సులో ఏఐ సహకారానికి భారత్ ప్రాధాన్యం ఇవ్వనుంది. ఏఐతో పాటు ఫిన్‌టెక్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా ఆధారిత వ్యవస్థలపై సభ్య దేశాల మధ్య సహకారాన్ని పెంచాలని భారత్ యోచిస్తోంది. మరోవైపు, స్మార్ట్ గ్రిడ్లు, ఎనర్జీ స్టోరేజ్, హైడ్రోజన్, బయోఫ్యూయల్స్, కీలక ఖనిజాలు, కార్బన్ క్యాప్చర్ వంటి రంగాల్లో సభ్య దేశాల మధ్య సహకారాన్ని పెంచేందుకు భారత్ యత్నిస్తోంది. అదే సమయంలో వాతావరణ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు క్లైమేట్ రెసిలియంట్ మౌలిక వసతులు, గ్రీన్ ఫైనాన్స్, సుస్థిర పట్టణ అభివృద్ధి వంటి అంశాలను కూడా ముందుకు తీసుకెళ్లనుంది. ఇంధన భద్రతపై కూడా సదస్సులో చర్చలు జరిగే అవకాశం ఉంది.

# పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

ఇకపై గ్రామ పంచాయతీలకు సొంత వనరుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీలో కాకుండా, సమీపంలోని జాతీయ బ్యాంకు (నేషనల్ బ్యాంక్) ఖాతాల్లో జమ చేసుకునేలా ఈ చట్ట సవరణను తీసుకొచ్చారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం–2018లోని సెక్షన్ 70 లోని సబ్ సెక్షన్ 3ను సవరించేందుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క నిన్న ప్రవేశపెట్టిన బిల్లుపై సభలో విస్తృత చర్చ జరిపిన అనంతరం సభ్యులు ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేశారు.

**డ్రా ప్రక్రియలో ఆలస్యానికి చెక్:**
ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారం గ్రామ పంచాయతీలు తమ సొంత ఆదాయ వనరుల ద్వారా సమకూర్చుకునే నిధులను తప్పనిసరిగా ప్రభుత్వ ట్రెజరీ ఖాతాలోనే జమ చేయాల్సి వస్తోంది. గ్రామాల అత్యవసర పనులకు ఆ నిధులను వినియోగించుకోవాలంటే ట్రెజరీ ద్వారా సుదీర్ఘమైన ప్రక్రియను పూర్తి చేయాల్సి రావడంతో పాటు, వివిధ అనుమతులు, పత్రాల సమర్పణ కారణంగా నిధుల విడుదలలో తీవ్ర ఆలస్యం జరుగుతోంది. కేంద్ర, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ నిధులు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్న తరహాలోనే, ఇకపై గ్రామ పంచాయతీల సొంత ఆదాయం కూడా నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే జమ అయ్యేలా ఈ చట్టాన్ని సవరించామని మంత్రి సీతక్క వెల్లడించారు.

**కేంద్రం నుంచి రూ.619 కోట్లు రావాల్సి ఉంది:**
గ్రామపంచాయతీల నిర్వహణ, అభివృద్ధి కోసం ప్రతి నెల ప్రభుత్వం రూ.50 కోట్లు వెచ్చిస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం వల్ల నిలిచిపోయిన కేంద్ర నిధుల్లో ఇంకా రూ.619 కోట్లు రాబట్టాల్సి ఉందని చెప్పారు. అలాగే, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ‘వీజీ రాంజీ’ పథకం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై రూ.2 వేల కోట్ల అదనపు భారం పడుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటల నిర్మాణాన్ని ప్రాధాన్యతతో చేపడుతున్నామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల రవాణా సదుపాయ మెరుగుకు ‘హ్యామ్’ విధానంలో వేల కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మిస్తున్నామని మంత్రి సభకు తెలిపారు.

# గణేశ్ నిమజ్జనానికి జీహెచ్ఎంసీ పక్కా ఏర్పాట్లు నగరం అంతటా 47 చోట్ల విగ్రహాల నిమజ్జనం..

వినాయక చవితి ఉత్సవాల మూడో రోజు నుంచే భారీ విగ్రహాల నిమజ్జనం ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రదేశాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వినాయక మండపాల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక యాక్షన్ టీములను రంగంలోకి దింపనున్నారు.

**47 ప్రాంతాల్లో నిమజ్జన కేంద్రాలు మరియు 110 క్రేన్లు**
నగరవ్యాప్తంగా హుస్సేన్ సాగర్‌తో పాటు 16 చెరువులు, 30 బేబీ పాండ్స్ కలుపుకొని మొత్తం 47 చోట్ల నిమజ్జనం జరగనుంది. గణేశుని విగ్రహాలను సురక్షితంగా నీటిలోకి దింపేందుకు మొత్తం 110 క్రేన్లను అందుబాటులో ఉంచుతున్నారు. ఇందులో ఒక్క హుస్సేన్ సాగర్ వద్దనే 40 క్రేన్లను కేటాయించారు.

**ఎన్టీఆర్ మార్గ్‌లో గేబియన్ వాల్స్ నిర్మాణం**
హుస్సేన్ సాగర్‌లో ఖైరతాబాద్ బడా గణేశ్‌తో పాటు వేలాది విగ్రహాల నిమజ్జనం జరుగుతుంది. ఈ సమయంలో భద్రత మరియు సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ఎన్టీఆర్ మార్గ్‌లో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో రెండు కొత్త గేబియన్ వాల్స్ నిర్మిస్తున్నారు. లుంబినీ పార్క్ వద్ద ఇప్పటికే ఉన్న గేబియన్ వాల్‌ను పునర్నిర్మించారు. విగ్రహాల బరువు మరియు క్రేన్ల వినియోగం వల్ల చెరువు కట్ట బలహీనపడకుండా, మట్టి కోతను అరికట్టి వేదికలు దెబ్బతినకుండా రక్షించడం ఈ నిర్మాణాల ఉద్దేశం.

**3 షిఫ్టుల్లో పారిశుధ్య పనులు మరియు సౌకర్యాలు**
ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ కోసం 770 మంది కార్మికులు 3 షిఫ్టుల్లో నిరంతరం పని చేయనున్నారు. చెత్త సేకరణ, తరలింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా 286 మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నారు.

**ఐడీఎల్ చెరువులో పూడిక తీత పనులు**
కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువులో గణేశ్ నిమజ్జనానికి హైడ్రా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. చెరువులోని ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు 20 అడుగులకు పైగా ఉన్న పూడికను తొలగిస్తున్నారు. ఊట నీరు చేరేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఐడీఎల్ చెరువును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

**వివిధ శాఖల సమన్వయం**
నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు పోలీస్, హైడ్రా, ఆర్టీసీ, రవాణా, జలమండలి, ఆర్అండ్‌బీ, విద్యుత్, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ మండలి మరియు పర్యాటక శాఖల అధికారులతో జీహెచ్ఎంసీ సమన్వయం చేసుకుంటోంది. ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ సరఫరా, నీటి నిర్వహణ మరియు పారిశుధ్యంపై సంయుక్త కార్యాచరణ రూపొందిస్తున్నారు.

# భారత్ అమ్ములపొదిలో 190 అణు వార్‌హెడ్లు- శత్రువులకు వణుకే.!

‘ఇండియాస్ న్యూక్లియర్ వెపన్స్–2026’ పేరుతో ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్ డైరెక్టర్ హాన్స్ క్రిస్టెన్సెన్ ఓ కథనం రాశారు. భారత్ వద్ద 190 అణు వార్‌హెడ్లు ఉన్నట్లు అంచనా వేశారు. ఇందులో 160 ఆపరేషనల్ లాంచర్ల కోసం సిద్ధంగా ఉండగా మరో 30 కొత్త క్షిపణుల కోసం ఉత్పత్తి దశలో ఉన్నాయని తెలిపారు. వాణిజ్య ఉపగ్రహ చిత్రాలు, పబ్లిక్ డేటా విశ్లేషణల ఆధారంగా ఈ అంచనాకు వచ్చినట్లు హాన్స్ క్రిస్టెన్సెన్ తెలిపారు. గాలి, నేల, సముద్రం ద్వారా ప్రయోగించగల అణువ్యవస్థలను భారత్ వేగంగా అభివృద్ధి చేస్తోందని హాన్స్ క్రిస్టెన్సెన్ పేర్కొన్నారు. 2026 ప్రారంభం నాటికి భారత్ వద్ద సుమారు 730 కిలోల వెపన్– గ్రేడ్ ప్లుటోనియం ఉన్నట్లు అంచనా వేశారు. ఒక్కో వార్‌హెడ్‌కు 4 కిలోల ప్లుటోనియం అవసరం అనుకున్నా ఈ నిల్వలు 140 నుంచి 225 వార్‌హెడ్ల తయారీకి సరిపోతాయని తెలిపారు. అయితే భారత్ తన వద్ద ఉన్న ప్లుటోనియం మొత్తాన్ని ఆయుధాల తయారీకే వాడకపోవచ్చని, కొంత రిజర్వ్‌గా ఉంచుకునే అవకాశం ఉందని హాన్స్ క్రిస్టెన్సెన్ కథనం పేర్కొంది. ఆయుధ సంపత్తిని పెంచుకున్నప్పటికీ భారత్ తన విధానాలకు కట్టుబడి ఉంది. 1998లో పోఖ్రాన్–×× అణుపరీక్షల తర్వాత భారత్ ‘నో ఫస్ట్ యూజ్’ సిద్ధాంతాన్ని ప్రకటించింది. తమ అణ్వాయుధాలు కేవలం శత్రు దేశాలను నిలువరించటానికి మాత్రమేనని పార్లమెంటులోనూ ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా, మరిన్ని కొత్త క్షిపణి వ్యవస్థలు అభివృద్ధి దశలో ఉన్నందున, రానున్న రోజుల్లో భారత్ అణ్వాయుధాల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది.

## హైదరాబాద్‌లో ఇక మెట్రో, ఆర్టీసీ ఏకీకృత ప్రయాణం.!

మహానగర ప్రయాణికులకు ప్రజారవాణాను మరింత సులభతరం చేసేందుకు తెలంగాణ రవాణా శాఖ సరికొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. భాగ్యనగరంలో వేర్వేరుగా ఉన్న రవాణా టికెటింగ్ వ్యవస్థలను అనుసంధానిస్తూ, మెట్రో రైలు మరియు ఆర్టీసీ బస్సుల్లో ఒకే పాస్‌తో ప్రయాణించే వినూత్న ఉమ్మడి విధానానికి రవాణా శాఖ శ్రీకారం చుట్టనుంది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ ఉమ్మడి రవాణా కార్డును అధికారికంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం అవసరమైన చర్యలు వేగవంతం చేశాయి.

**మూడు కేటగిరీలలో పాస్‌లు:**
ప్రయాణికుల నిత్య అవసరాలకు అనుగుణంగా ఈ ఉమ్మడి పాస్‌లను మూడు విభాగాలలో అందుబాటులోకి తీసుకురానున్నారు.
రోజువారీ పాస్: ఒక్క రోజు అత్యవసర ప్రయాణాలు చేసే వారి కోసం ప్రత్యేకంగా రూపుదిద్దింది. వీక్లీ పాస్: వారంలో కొన్ని రోజులు మాత్రమే ప్రయాణించే వారి సౌకర్యార్థం తీర్చిదిద్దారు. నెలవారీ పాస్: నిత్యం ప్రయాణించే ఐటీ ఉద్యోగులు, సాధారణ సిబ్బంది మరియు విద్యార్థుల కోసం తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో నెలవారీ పాస్ ధరను ప్రాథమికంగా రూ.7,500గా నిర్ణయిస్తూ ఆర్టీసీ అధికారులు ఛార్జీల ప్రతిపాదనలతో కూడిన తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.
ఈ నూతన కార్డు ద్వారా ప్రయాణికులు నగరం అంతటా ఉన్న మెట్రో సర్వీసులతో పాటు, ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిచే సాధారణ ఆర్డినరీ బస్సుల నుండి మెట్రో లగ్జరీ ఏసీ బస్సుల వరకు ప్రయాణించవచ్చు. ఈ సౌకర్యం హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్ సరిహద్దుల వరకు విస్తరించి ఉంటుంది.

**ఎంఎంటీఎస్, సెట్విన్‌లకు మినహాయింపు:**
ప్రారంభ దశలో ఈ ఏకీకృత కార్డు విధానాన్ని కేవలం మెట్రో, ఆర్టీసీ సేవలకు మాత్రమే పరిమితం చేశారు. ప్రస్తుతం భాగ్యనగరంలో అందుబాటులో ఉన్న ఎంఎంటీఎస్ లోకల్ రైళ్లను మరియు సెట్విన్ బస్సులను ఈ ఉమ్మడి పాస్ పరిధిలోకి తీసుకురాలేదని, భవిష్యత్తులో విస్తరించే అవకాశముందని అధికారులు వెల్లడించారు.

## కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద పసుపు నీళ్ల శుద్ధిపై పోలీసుల విచారణ

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ ప్రాంగణంలో పసుపు నీళ్లతో శుద్ధి చేసిన ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. బిఆర్ఎస్ నేతల తీరుపై కాంగ్రెస్ దళిత నేతలు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ పరిసర ప్రాంతాలలో పోలీసులు స్వయంగా పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. ఘటన జరిగిన ప్రదేశానికి చేరుకున్న ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ఆధారాలు సేకరించడంతో పాటు అక్కడి సిబ్బందిని, స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫామ్ హౌస్ వద్ద చోటుచేసుకున్న ఈ పరిణామంపై పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు.

## వట్టిపోతున్న బోర్లూ.. వాడిపోతున్న పైర్లు!

ప్రధానంగా 66 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు నమోదు కావాల్సి ఉండగా, ఈసారి 52.81 లక్షల ఎకరాల్లో మాత్రమే నాట్లు పడ్డాయి. అధికంగా నీటి ఆధారమైన వరి సాగు సుమారు 20 శాతం వరకు తగ్గింది. ఇక పత్తి అంచనా సాగు 47 లక్షల ఎకరాలకు గాను 48 లక్షల ఎకరాల్లో సాగు నమోదైంది. 6.49 లక్షల ఎకరాల విస్తీర్ణంలో అపరాలు సాగవుతుండగా అది 7.86 లక్షల ఎకరాలకు చేరింది. చాలా ప్రాంతాల్లో నాట్లు వేసిన రైతులు మాత్రం పంటను కాపాడుకోవడానికి ఎన్నో పాట్లు పడుతున్నారు. రాష్ట్రంలో ఈ సీజన్‌కు సంబంధించి ఇప్పటిదాకా 49 రోజుల పాటు వర్షం కురిసింది. 598.9 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి గాను కేవలం 478.2 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. మొత్తం మీద 20 శాతం లోటు వర్షపాతం ఏర్పడగా, 15 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగిలిన 18 జిల్లాల్లో లోటు వర్షపాతమే కొనసాగుతోంది. ముఖ్యంగా జనగామ, వరంగల్, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, ఖమ్మం, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో దాదాపు 40 శాతం లోటు వర్షపాతం కొనసాగుతుండటం గమనార్హం. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుతోంది.

# మాతో అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోండి బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల ఫిర్యాదు

అసెంబ్లీ గేటు వద్ద తమపై దాడి చేసి, అసభ్యకరంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. మరోవైపు రేపు జాతీయ మహిళా కమిషన్, ఎన్‌హెచ్ఆర్‌సీని బీఆర్ఎస్ బృందం కలవనుంది.
అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గేటు వద్ద లోపలికి వెళ్లకుండా అడ్డుకొని, తమపై దాడి చేసి, అసభ్యకరంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని సైఫాబాద్ పోలీస్ స్టేషన్?లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, సత్యవతి రాథోడ్ ఫిర్యాదు చేశారు. అసెంబ్లీకి బీజేపీ వాళ్లు ప్లకార్డులు పట్టుకుని వస్తే లోనికి అనుమతించారని, నల్ల షర్టులు వేసుకువచ్చి నందుకు తమ వారిని ఎందుకు అడ్డుకున్నారని మాజీ మంత్రులు ప్రశ్నించారు.
రేవంత్ రెడ్డి ఇంతవరకూ ప్రశ్నించలేదు తమని అడ్డుకునేందుకు 500 మంది పోలీసులను పెట్టారని, తాము రాగానే అప్పటివరకు ఉన్న ఆడ పోలీసుల స్థానంలో మగ పోలీసులు వచ్చారని ఆరోపించారు. తామేదో రౌడీలన్నట్లు రోడ్డుపైనే అడ్డుకుని అమానుషంగా ప్రవర్తించారని, తన గొంతు పట్టుకున్నారని, చీర లాగారని సునీతారెడ్డి తెలిపారు. ఆనాడు ద్రౌపదికి జరిగిన అవమానమే తమకు జరిగిందని అన్నారు. తన పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును సీఎం రేవంత్ రెడ్డి ఇంతవరకూ ప్రశ్నించలేదని విమర్శించారు.

**వారిపై చర్యలు తీసుకోవాలి**
ఆడ సభ్యుల ముందు మగ పోలీసులను ఎందుకు పెట్టారని, మగ సభ్యుల వద్దకు ఆడ పోలీసులను పంపినప్పుడే ప్రభుత్వ కుట్ర అర్థమైందని విమర్శించారు. మహిళా పోలీసులు తమకు ఎక్కడ తగులుతారోనని జాగ్రత్తగా వ్యవహరించారని, కమాండ్ కంట్రోల్‌లో కంప్లయింట్ ఇచ్చినా ఇంతవరకూ సమాధానం లేదని, తాము కంప్లైంట్ ఇచ్చినందుకు తమపైనే కేసు పెట్టారని తెలిపారు. తమకు ఈ పరిస్థితి ఉంటే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడిదని నిలదీశారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి, తమపట్ల అమానుషంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
అసెంబ్లీకి బీజేపీ వాళ్లు ప్లకార్డులు పట్టుకుని వస్తే లోనికి అనుమతించారు. నల్ల షర్టులు వేసుకొచ్చినందుకు మా వారిని ఎందుకు అడ్డుకున్నారు. మేము రౌడీలన్నట్లు రోడ్డుపైనే అడ్డుకుని అమానుషంగా ప్రవర్తించారు. కమాండ్ కంట్రోల్‌లో కంప్లయింట్ ఇచ్చినా ఇంతవరకూ సమాధానం లేదు. మేము కంప్లైంట్ ఇచ్చినందుకు మాపైనే కేసు పెట్టారు. మాతో అమానుషంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలి” – మహిళా ఎమ్మెల్యేలు ఢిల్లీలో అసెంబ్లీ వద్ద జరిగిన దాడిపై ఫిర్యాదు మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం ఢిల్లీ వెళ్లింది. రేపు జాతీయ మహిళా కమిషన్, ఎన్‌హెచ్ఆర్‌సీని బీఆర్ఎస్ బృందం కలవనుంది. అసెంబ్లీ వద్ద జరిగిన దాడిపై బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేయనున్నారు. ఢిల్లీ వెళ్లిన వారిలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మీ, జగదీశ్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి ఉన్నారు.
ఫామ్‌హౌస్‌లో భేటీ మొదలుకుని 3 రోజుల వరుస ఘటనలపై విచారణ జరిపిస్తాం : రేవంత్ రెడ్డి
మహిళా పోలీసులపై బీఆర్?ఎస్? ఎమ్మెల్యేల దురుసు ప్రవర్తన – సైఫాబాద్? పీఎస్?లో కేసు నమోదు
అసెంబ్లీ చరిత్రలో ఈరోజు బ్లాక్ డే – మహిళలు అని చూడకుండా దారుణంగా ప్రవర్తించారు: సునీతా లక్ష్మారెడ్డి

# వీర తెలంగాణ నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ

**-సాయుధ తెలంగాణ పోరాట ఫలితమే భూ ఎజెండా.**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10





వీర తెలంగాణ నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ నలభై ఒకటవ వర్ధంతి కార్యక్రమం జరిగింది.ముందుగా ఐలమ్మ చిత్రపటానికి సీనియర్ నాయకులు మందా నరసింహారావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కామ్రేడ్ చాకలి ఐలమ్మ చూపిన తెగువ ధైర్యం ఆనాటి పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. నైజాం సర్కార్ తన భూమిలో పంటను బలవంతంగా ఎత్తుకెళుతున్న తీరుకు నిరసనగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ అండతో తన పంటను కాపాడుకోవడానికి ఐలమ్మ చేసిన పోరాటం వలన పోరాటంలో పాల్గొనే ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చిందని అన్నారు. తనను తన కుటుంబాన్ని నైజాం మూకలు చిత్రహింసలకు గురిచేసిన ఏ మాత్రం భయపడకుండా తెగించి పోరాటం చేసిందని అన్నారు. ఐలమ్మ తన పంట కోసం సాగించిన పోరాటం మహత్తర తెలంగాణ ఉద్యమానికి ఊపునిచ్చిందని ఎంతోమంది కౌలు రైతులు, పేద రైతులు తమ పంటను రక్షించుకోవడానికి నైజాం నవాబు అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటంలోకి వచ్చారని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితమే నేడు ఏ పాలక ప్రభుత్వాలు వచ్చినా భూ ఎజెండాను ముందుకు తీసుకొస్తున్నారని ఇది కమ్యూనిస్టుల విజయమని కొనియాడారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు భూ పోరాటాలను పేదవాడికి భూమి దక్కేవరకు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ వాంకుడోత్ కోబల్ నాయకులు కె సమ్మయ్య, ఎం లింగయ్య వై వెంకటేశ్వరరావు,మంద నాగకృష్ణ,శ్రీనివాసరావు, జలాల్ ,కొలిపాక వెంకటేశ్వర్లు సతీష్, సురేష్,విజయ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీరవనిత చాకలి ఐలమ్మ







**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

**-భూమి, భుక్తి కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి కోసం ధైర్యసాహసాలతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. గురు వారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం, త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. భూమి, భుక్తి కోసం ఆమె చూపిన పోరాటపటిమ నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని తెలిపారు. ముఖ్యంగా యువత, మహిళలు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సామాజిక అభివృద్ధికి, సమానత్వం కోసం కృషి చేయాలని సూచించారు. చాకలి ఐలమ్మ జీవితం స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆమె పోరాటం నుంచి నేటి తరాలు ధైర్యసాహసాలు, మానవ విలువలు, సామాజిక బాధ్యత, న్యాయం వంటి విలువలను అలవరుచుకోవాలని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, డిఆర్ఓ పద్మావతి, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి,జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎ. శ్రీలత, బీసీ సంఘాల నాయకులునేరెళ్ల రమేష్, అజిత్ కుమార్, రెచర్ల సర్వేశ్వర రావు, కణతాల వసంత రావు, పోగుల లక్ష్మీనారాయణ, చిటికెన మునలయ్య, ముదిగొండ రాంబాబు, కొదుమురి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై రైతుల రాస్తారోకో

**-కాలిన మోటార్లతో రహదారిపై నిరసన.. 12 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్**

రాయికల్ మండల్, తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 10.



రైతులకు ప్రకటించిన విద్యుత్ సరఫరాలో కోతలు విధించడాన్ని నిరసిస్తూ పలు రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు గురువారం రాయికల్ పట్టణంలో ఆందోళన చేపట్టారు. పట్టణంలోని విద్యుత్ ఉపకేంద్రం ఎదుట జగిత్యాల--రాయికల్ ప్రధాన రహదారిపై పెద్ద సంఖ్యలో రైతులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలు కొంతసేపు నిలిచిపోయాయి.విద్యుత్ కోతల కారణంగా వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలిపోయిన విద్యుత్ మోటార్లను రహదారిపై ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. వ్యవసాయానికి కనీసం 12 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరా ఎప్పుడు నిలిచిపోతుందో, ఎప్పుడు పునరుద్ధరిస్తారో రైతులకు ముందస్తుగా సమాచారం అందించాలని కోరారు.రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సుధీర్‌రావు, విద్యుత్ శాఖ జగిత్యాల రూరల్ ఏడీఈ సింధూర శర్మ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ నెల 20వ తేదీలోగా సమస్యలను పరిష్కరించాలని రైతులు విద్యుత్ అధికారులను కోరారు. అప్పటిలోగా సమస్యలు పరిష్కారం కాకపోతే రహదారిపై వంటావార్పు తదితర కార్యక్రమాలు చేపట్టి ఆందోళనను ఉధృతం చేస్తామని రైతు సంఘాల నాయకులు హెచ్చరించారు.

# దక్షిణముఖి హనుమాన్ ఆలయంలో చందన పూజ

ముధోల్:10సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని దక్షిణముఖి హనుమాన్ ఆలయంలో స్వామివారికి డాంగే మారుతి పటేల్ అనే భక్తుడు చందన (చంద్రం)తో భక్తిశ్రద్ధలతో గురువారం ప్రత్యేక పూజలను చేశారు. శ్రావణమాసం ముగింపు సందర్భంగా పోలాల అమావాస్య కావడంతో గత నెలరోజులుగా ఆలయాల్లో శివరామకృష్ణ భజన మండలి భక్తులు భజనలు చేశారు. దీంతో భజన దిండులు కీర్తనలను ఆలపిస్తూ హనుమాన్ ఆలయం నుండి శివాలయం, మహాలక్ష్మి ఆలయాల్లో పూజలను నిర్వహింపచేశారు. హనుమాన్ ఆలయంలో స్వామివారికి అభిషేకం, చందన అలంకరణ, ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాలను చేపట్టారు. హనుమాన్ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రామనామ స్మరణతో మార్మోగింది.అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బయమొల్ల గంగాధర్, దప్కల్ గంగాధర్, పెద్దన్న, బాబు పటేల్,రుక్మాజి పటేల్, బాలాజీ, కానమొల్ల రవి, డాంగే రమాకాంత్ పటేల్, గంగాధర్ పటేల్, శంకర్, డాంగే సాయి పటేల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో బీసీల హక్కుల సాధనకు ఉద్యమించాలి

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమెళ్ల శంకర్**




భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):

వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమెళ్ల శంకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, ఆత్మగౌరవ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. భూమి, భుక్తి, ఆత్మగౌరవం కోసం నాటి భూస్వామ్య పెత్తందారులకు వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణలో బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా, రాజకీయ ప్రాతినిధ్యం, విద్యా--ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, వెనుకబడిన వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని శంకర్ కోరారు. చాకలి ఐలమ్మను తెలంగాణ ప్రభుత్వం, ప్రజా సంఘాలు మహిళా ధైర్యానికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా స్మరిస్తున్నాయి. ఐలమ్మకు ఘన నివాళులు అర్పించిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌బాల్ పోటీల్లో జడ్పీహెచ్ఎస్ నగునూర్ విద్యార్థి ప్రతిభ



తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 10

జిల్లాస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో నగునూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి వై. ప్రణీత్ ప్రతిభ కనబరిచి సబ్‌జూనియర్స్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో మంచిర్యాల జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో వై. ప్రణీత్ పాల్గొననున్నాడు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు,తిరుపతి రావు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్న పాఠశాల పీడీ కనకం సౌజన్యను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఆమె శిక్షణలో పలువురు విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వై. ప్రణీత్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించాలని పాఠశాల ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు

మంగపేట, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చిట్యాల చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా గురువారం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రాచకొండ గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ప్రసాద్, ముత్యాలు పాల్గొని ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనియాడారు. మహిళా మండల అధ్యక్షురాలు పున్నెం నాగలక్ష్మి, మంగపేట గ్రామ అధ్యక్షులు తాడి రమణ, వేల్పుల సురేష్, లొంక రాజు, పద్మ, గట్టికొప్పుల ఉపేందర్, నూతులకంటి రమేష్, నూతులకంటి ముకుందం, ఈశ్వర్, చందు, కుదురుపాక చిట్టిబాబు, జనార్దన్, రాచకొండ సమ్మయ్య, భారతమ్మ, కే. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

-వేడుకలు నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):
తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ వర్ధంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలను స్మరిస్తూ ప్రభుత్వం ఆమె జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ పేరిట మహిళ విశ్వవిద్యాలయం ఏప్రిల్ 2022లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు లోని కోఠి మహిళ కళాశాలను తెలంగాణ తొలి మహిళ విశ్వవిద్యాలయంగా ప్రకటించిందని తెలిపారు. 2024లో అది వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా అవతరించిందని అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కే. వై. ప్రసాద్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళు లర్పించారు.

# పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

-చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి:: సర్పంచ్ ఈర్వంత్



తానూర్:10సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)
మండలంలోని ఎల్వి గ్రామంలో గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. సర్పంచ్ ఈర్వంత్, గ్రామస్తులు కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. చాకలి ఐలమ్మ జీవితమే ఒక పోరాట గాధ అని, భూస్వాముల దయనకాండకు వ్యతిరేకంగా పేదల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం ధైర్యం నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ పోతారెడ్డి, మాజీ ఎంపీటీసీ బాపూరావు, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సాహెబ్ రావ్,సంజు, సాయినాథ్, కుల సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు సెయింట్ థెరిస్సా విద్యార్థులు ఎంపిక

-ఎస్ జి ఎఫ్ ఐమండల స్థాయి పోటీల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్‌లో ప్రతిభ




ఆత్మకూరు: సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక):
ఎస్ జి ఎఫ్ ఐ మండల స్థాయి క్రీడా పోటీల్లో ఆత్మకూరులోని సెయింట్ థెరిసా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జెడ్ పి ఎస్ ఎస్ నీరుకుల్లా పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ తదితర విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అండర్-14 -17 విభాగాల్లో విద్యార్థులు ప్రతిభను చాటుకుని జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ నిర్మల్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ జీనా, కరస్పాండెంట్ సిస్టర్ రోస్మి, పీఈటీలు, ఉపాధ్యాయులు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రానున్న జిల్లా స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# తొర్రూర్ ఎస్టి నియోజకవర్గ అయితే నిత్యం ప్రజాసేవలో పనిచేస్తున్న ముద్దుబిడ్డ జాటోత్ సాయి కృష్ణ గారు ఎమ్మెల్యేగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు

పాలకుర్తి/తొర్రూర్) తెలంగాణ పత్రిక ప్రతినిధి!
పున్నం సారయ్య
నియోజకవర్గమైతే జాటోత్ సాయి కృష్ణ గారిని మీరూ గ చూడాలని ప్రజల కోరికలి ప్రజాసేవలో ఉమ్మడి వరంగల్ ఉమ్మడి నల్గొండ జిల్లాలో విద్యాసంస్థలను పెట్టి పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం కృషి చేస్తున్నారు అదేవిధంగా పేద ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం ప్రజల కోసం ప్రజల బాగోగుల కోసం కృషి చేస్తున్న వ్యక్తి అన్నా అంటే జాటోత్ సాయి కృష్ణ గారు అని తెలుసు అందుకే ప్రజలు తొరూరు ని నియోజకవర్గము గ ప్రకటన చేయాలనీ ఎన్నో సార్లు మీడియా లలో పేపర్స్ లలో వాట్సాప్ లలో డిమాండ్ చేశారు ఎస్టీ



నియోజకవర్గమైతే జాటోత్ సాయి కృష్ణ గారు ని ఎమ్మెల్యేగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు

తొరుదు నివాసిగా తొర్రూర్ లో అన్ని వర్గాలను అన్ని మండలాల్లో అన్ని వర్గాలకు కలుపుకు కొనిపోయే మనసత్వం ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే గుణం ఎవరు ఏ కులమైనా ఎక్కుల సంఘాల అయినా ఎక్కడైనా తప్పులు జరిగితే నిటారుగా నిలబడి కండించడం అతని నైజం ధైర్యవంతుడు ఏ వేదికైనా ఏ ఏ ప్రదేశమైనా ఏ అధికార యంత్రాంగమైనా వారికి అండ దండాలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి పార్టీలకతీతంగా ప్రజాభిమానం పొందిన నేతగా పేద కుటుంబంలో పుట్టిన టీకే తండ గ్రామ వాసిగా మంచి హృదయం కలిగిన నేతగా ఉన్నారు . అందుకే ప్రజలు సొంత ఊరైన వారికి పట్టం కట్టాలని మెజార్టీ ప్రజల అభిప్రాయం

# గణేష్ ఉత్సవ మండపాల నిర్వాహకులు నిబంధనలు తప్పక పాటించాలి







-డీఎస్పీ ఆదినారాయణ
భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10
గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీస్, మున్సిపల్ శాఖల నిబంధనలు సూచనలను తప్పనిసరిగా పాటించాలని కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ సూచించారు. గణేష్ మండపం ఏర్పాటు చేయడానికి ముందుగా సంబంధిత పోలీస్, మున్సిపల్ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై, ఇరుకైన వీధుల్లో, వివాదాస్పద స్థలాల్లో లేదా ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేయకూడదని సూచించారు. మండపం, స్టేజ్, స్వాగత తోరణాలు ట్రాఫిక్‌కు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండపం వద్ద ప్రవేశం, నిష్క్రమణ మార్గాలను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్‌ను నిర్ణయించిన ప్రదేశాల్లో మాత్రమే ఏర్పాటు చేయాలని సూచించారు. పెద్ద మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, రాత్రి సమయంలో బాధ్యత కలిగిన నిర్వాహకులు, వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు నీటి డ్రమ్ములు, ఇసుక బస్తాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, అందుబాటులో సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యుత్ వైరింగ్‌ను నిపుణుల ద్వారా సురక్షితంగా చేయించుకోవాలని, అనుమతి లేకుండా విద్యుత్ కనెక్షన్లు వినియోగించకూడదని స్పష్టం చేశారు. లౌడ్‌స్పీకర్లు, సౌండ్ సిస్టమ్ వినియోగానికి అవసరమైన అనుమతులు పొందాలని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్‌స్పీకర్లు, సౌండ్ సిస్టం వినియోగించకూడదని తెలిపారు. నిర్ణయించిన శబ్ద పరిమితులను పాటించాలని, డీజేలు నిషేధమని సూచించారు. మండపాల వద్ద మద్యం సేవించి గొడవలకు పాల్పడటం, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విరాళాలను స్వచ్ఛందంగా మాత్రమే స్వీకరించాలని, ఎవరినీ బలవంతం చేయకూడదని సూచించారు. మండపాల చుట్టూ వ్యాపారులు, ఆహార స్టాళ్లు ఏర్పాటు చేసినప్పుడు రహదారులను ఆక్రమించకుండా చూడాలని తెలిపారు. ఇతర మతాల ప్రార్థనా స్థలాలకు సమీపంలో వివాదాలకు దారితీసే విధంగా బ్యానర్లు, పోస్టర్లు, జెండాలు ఏర్పాటు చేయకూడదని, విగ్రహం, మండపం, అలంకరణలు అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గౌరవించే విధంగా ఉండాలని సూచించారు. వీలైనంత వరకు పర్యావరణహిత మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు. విగ్రహ నిమజ్జనం కోసం అధికారులు సూచించిన మార్గాలు, నిమజ్జన కేంద్రాలను మాత్రమే వినియోగించాలని తెలిపారు. నిమజ్జన ఊరేగింపు సమయంలో ట్రాఫిక్, పోలీస్ అధికారులు ఇచ్చే సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సామరస్యంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని కొత్తగూడెం డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ -- 100, ఫైర్ -- 101, అంబులెన్స్ -- 108 నంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం త్రీ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్హెచ్ఓ ప్రవీణ్ కుమార్, ఎస్సై రమేష్, సిబ్బంది పాల్గొన్నారు

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండనీయం

-తెలంగాణ శాసనసభ చరిత్రలో ఇదొక చీకటి రోజు: కాంగ్రెస్ నాయకులు రామన్నగారి రాఘవేందర్ గౌడ్, కౌడే మహేష్ కురుమ

మేడ్చల్ సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక:
గౌరవ శాసనసభ స్పీకర్‌పై శాసనమండలి సభ్యుడు తాతా మధుసూదన్ చేసినట్లు ఆరోపణలు వస్తున్న అనుచిత, అవమానకర వ్యాఖ్యలను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన శాసనసభ గౌరవానికి, తెలంగాణ సమాజ ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఉందని వారు పేర్కొన్నారు. స్పీకర్‌పై మాత్రమే కాకుండా ఆయన కుటుంబ సభ్యులను సైతం అవమానించేలా మాట్లాడటం అత్యంత బాధాకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. ఇది ఒక వ్యక్తికి లేదా ఒక వర్గానికి జరిగిన అవమానం కాదని, ప్రజాస్వామ్య వ్యవస్థకు, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా భావించాలని పేర్కొన్నారు. శాసనసభ ప్రాంగణంలో ఇలాంటి భాషను ఉపయోగించడం అత్యంత తీవ్రమైన విషయమని, ఇలాంటి ఘటనలు చట్టసభల గౌరవాన్ని దెబ్బతీస్తాయని ఆయన



అన్నారు. ఈ వ్యవహారంపై శాసనమండలి చైర్మన్ తగిన చర్యలు తీసుకుని, బాధ్యుడైన సభ్యుడిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా చట్టసభలోని ప్రతి సభ్యుడు ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని మహేష్ కురుమ అన్నారు. అడ్డగోలుగా, అభ్యంతరకరంగా మాట్లాడినా చెల్లుతుందనే భావనకు అడ్డుకట్ట వేయాలని, ఇలాంటి దుర్మార్గపు పోకడలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ఘటనలను క్షమించి వదిలేస్తే భవిష్యత్తులో చట్టసభల పట్ల గౌరవం మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. శాసనసభ గౌరవాన్ని కాపాడేందుకు సంబంధిత సభ్యుడిపై కఠిన చర్యలు తీసుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై ప్రతిపక్ష నాయకుడు కే. చంద్రశేఖర్ రావు సభకు క్షమాపణ చెప్పాలని వారు కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భిన్నాభిప్రాయాలు సహజమే అయినప్పటికీ, వ్యక్తిగత దూషణలకు, కుటుంబ సభ్యులను అవమానించే వ్యాఖ్యలకు ఎలాంటి స్థానం ఉండకూడదని స్పష్టం చేశారు. శాసనసభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లేవనెత్తిన అంశంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, స్పీకర్‌పై దుర్భాషలాడిన సభ్యుడిపై అనర్హత వంటి కఠిన చర్యల అవసరాన్ని ప్రస్తావించిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ఈ ఘటనపై సభా నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. "చట్టసభ గౌరవం కాపాడటం ప్రతి సభ్యుడి బాధ్యత. రాజకీయ విభేదాలు ఉన్నా వ్యక్తిగత అవమానాలకు తావివ్వకూడదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి" అని వారు పేర్కొన్నారు.

# ముత్యంపేటలో విషాదం కొడుకుతో కలసి భావిలో దూకి ఆత్మహత్య

జగిత్యాల, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):
జగిత్యాల జిల్లా మల్యాల మండల్ ముత్యంపేట గ్రామ శివారులో విషాదం నెలకొంది. ముత్యంపేట శివారులోని వ్యవసాయ బావిలో దూకి కవిత అనే మహిళా తన చిన్న కొడుకు శశాంక్ తో పాటు ఆత్మహత్యకు పాల్పడింది. కవిత మృతదేహం లభ్యం కాగా కుమారుడి శవం లభించలేదు. పోలీసులు వ్యవసాయ బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. వివరాలు తెలియాల్సి ఉంది. మల్యాలకు చెందిన గుండేటి కవిత (36) భర్త దశరథంతో కలిసి కవిత నివసిస్తోంది. ఆమెకు ఇద్దరు కుమారులు ఉన్నారు.



గుడిపేట శివారులోని బావి వద్ద చెప్పులు సెల్‌ఫోన్ గుర్తించారు. తాను చనిపోతున్నానని అన్న



కొమురయ్యకు ఫోన్‌లో తెలిపినట్లు సమాచారం. ఘటనపై ఎస్సై సందీప్ దర్యాప్తు చేస్తున్నారు.

# కొత్తగూడెంలో వైద్య మాఫియా ఆరోపణలు

**-కొత్తగూడెంలో 'మెడికల్ మాఫియా' దందా?**
**-పేదల నడ్డి విరుస్తున్న వైద్య ఖర్చులు.. అవసరమా?**
**-అనవసరమా? తెలియని పరీక్షలతో వేలాది రూపాయల వసూళ్లు!**

కొత్తగూడెం, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):

అనారోగ్యంతో ఆసుపత్రి గడప తొక్కిన పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాల్సింది పోయి.. అదనపు ఆర్థిక భారంగా మారుతోందన్న ఆరోపణలు కొత్తగూడెం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగుల పరిస్థితిని, వారి ఆర్థిక స్థితిగతులను పట్టించుకోకుండా వరుసగా వివిధ రకాల పరీక్షలు సూచిస్తూ భారీగా బిల్లులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రోగి భయమే పెట్టుబడిగా..?**

అనారోగ్యంతో ఆందోళనలో ఉన్న రోగులు, వారి కుటుంబ సభ్యులను మరింత భయభ్రాంతులకు గురిచేసేలా మాట్లాడి ఖరీదైన పరీక్షలకు పంపుతున్నారనే విమర్శలు ఉన్నాయి. "ఈ పరీక్ష తప్పనిసరి", "వెంటనే స్కానింగ్ చేయాలి", "పరీక్ష చేయకపోతే ప్రమాదం" అంటూ ఆందోళనకు గురిచేసి పరీక్షలు చేయిస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయి. అయితే ప్రతి వైద్య పరీక్షను అనవసరమైనదిగా పరిగణించడం సరికాదు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి వైద్యపరంగా అవసరమైన పరీక్షలు చేయడం చికిత్సలో సహజమైన ప్రక్రియ. కానీ ఏ పరీక్ష ఎందుకు చేస్తున్నారో, దాని ఖర్చెంత, నిజంగా అవసరమా అనే వివరాలను రోగికి స్పష్టంగా చెప్పకుండా పరీక్షల పరంపర కొనసాగిస్తే మాత్రం అది తీవ్రమైన ప్రజా ప్రయోజన సమస్యగా మారుతుంది.




**ఒక జ్వరం.. వేలకు వేలు బిల్లు!**

సాధారణ జ్వరం, కడుపునొప్పి, నీరసం, తలనొప్పి వంటి సమస్యలతో ఆసుపత్రికి వెళ్లిన కొందరు రోగులకు రక్త పరీక్షలు, స్కానింగ్‌లు, ఇతర డయాగ్నస్టిక్ పరీక్షలు వరుసగా సూచిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పరీక్షలు, వైద్యుల ఫీజులు, మందులు కలిపి ఒక సాధారణ కుటుంబం భరించలేనంత బిల్లు వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ కూలీపై ఆధారపడే కుటుంబాలకు రూ.5 వేలు, రూ.10 వేలు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు రావడం తీవ్ర ఆర్థిక భారంగా మారుతోంది. అప్పు చేసి వైద్యం చేయించుకునే పరిస్థితి ఏర్పడుతోందని బాధితులు చెబుతున్నారు.

**ల్యాబ్‌లు, స్కానింగ్ కేంద్రాలపై తనిఖీలు ఎక్కడ?**

ప్రైవేట్ ఆసుపత్రులతో పాటు డయాగ్నస్టిక్ ల్యాబొరేటరీలు, స్కానింగ్ కేంద్రాల పనితీరుపై కూడా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉంది. కొత్తగూడెం పట్టణంలో ఎన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు, డయాగ్నస్టిక్ కేంద్రాలు నిబంధనల ప్రకారం నమోదై ఉన్నాయి? వాటిపై చివరిసారిగా ఎప్పుడు తనిఖీలు నిర్వహించారు? రోగులకు సూచిస్తున్న పరీక్షలు వైద్యపరంగా అవసరమైనవేనా? పరీక్షలకు సంబంధించిన ఛార్జీలు పారదర్శకంగా ఉన్నాయా? అనే ప్రశ్నలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. డీఎంహెచ్ఓ కార్యాలయం స్పందించాలి ప్రైవేట్ వైద్య సంస్థలపై అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని ప్రజల్లో నెలకొన్న అభిప్రాయాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తొలగించాల్సిన అవసరం ఉంది. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. అవసరం లేని పరీక్షలు చేయించి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నట్లు విచారణలో తేలితే సంబంధిత సంస్థలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో ఆధారాలు లేకుండా వైద్యులను నిందించకుండా, ప్రతి ఆరోపణను సమగ్రంగా విచారించి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని పలువురు సూచిస్తున్నారు. "ప్రజల ఆరోగ్యం వ్యాపారం కాకూడదు" వైద్యం అనేది సేవా రంగం. రోగి అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకుని భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజమైతే అది తీవ్రంగా పరిగణించాల్సిన అంశం. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కొత్తగూడెంలో ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు, స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారా? అవసరం లేని పరీక్షల పేరుతో వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలపై విచారణ చేపడతారా? ప్రజలకు వైద్య ఖర్చులపై పారదర్శక సమాచారం అందేలా చర్యలు తీసుకుంటారా ఇప్పుడు ఈ ప్రశ్నలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది.

# రైతంగ పోరాట మాతృమూర్తి సాకలి ఐలమ్మ

ఓదెల సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

ఓదెల రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ విరానారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకనలు నిర్వహించి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతాంగ పోరాట మాతృమూర్తి సాకలి ఐలమ్మ అని అన్నారు అంతే కాకుండా ఏడవనిజం నవాబు పాలనలో తెలంగాణ రైతులు ఎదుర్కొన్న దొరల దౌర్జన్యానికి బహుజనులు ఎదుర్కొన్న వివక్షను మహిళలు ఎదుర్కొన్న అన్యాయాలను ప్రతిఘటించిన చైతన్య జ్యోతి సాకలి. ఐలమ్మ అని అన్నారు ఆమె పోరాటం కేవలం భూమి కోసం కాదు ఆత్మగౌరవం కోసం సమానత్వం కోసం జరిగిన మహాసంగ్రామం బానిసత్వానికి తలగకుండా తాము సాగించిన భూమిపై హక్కు సాధించాలని సంకల్పంతో నాడు పేద రైతుల కూలీల సంఘటితమయ్యారు ఈ



పోరాటంలో ఐలమ్మ ముందు నడిచి విజయం సాధించింది అటువంటి ఐలమ్మ జయంతిని జరుపుకోవడం చాలా సంతోషమని తెలంగాణ రైతన్న పోరాట స్ఫూర్తిని తిరిగి ప్రజల్లో నాటడమే ఆ స్ఫూర్తి నేడు కూడా సామాజిక న్యాయం కోసం భూమి హక్కుల కోసం సమాన హక్కుల కోసం పోరాడే వారికి ప్రేరణ ఇస్తుందని అని అన్నారు ఆమె చూపించిన బాటలోనే నడిచి ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ కనికి రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్. కార్యదర్శి వెంకట లక్ష్మణ్ ఉపసర్పంచ్ ప్రవీణ్ వార్డు సభ్యులు చింతం కుమారస్వామి అప్పని తిరుపతి పెరక సంఘం అధ్యక్షులు కాని గంటి శంకరయ్య మెరుగు రంగన్న నాగపురి రవి రామంచ అనిల్ చెరుకు శంకర్ చెరుకు శ్రీనివాస్ వంగరి చందు తీర్థాల కుమార్ రామినేని రాజేంద్రప్రసాద్ రజక సంఘం అధ్యక్షులు పైడిపల్లి రమేష్ ఉపాధ్యక్షుడు శాతాల విష్ణు సంఘం పెద్దలు మేడిచర్ల చంద్రయ్య రామడుగు వెంకటేష్ మడికొండ వీరయ్య చతల్ల రామస్వామి చేతల శ్రీనివాస్ చాతల రవి శాతల్లా సమ్మయ్య రామడుగు మల్లయ్య కుమార్ మడికొండ రాకేష్, రామడుగు శ్రీనివాస్ శాతల వెంకటేష్ ఎలబోతారం శ్రవణ్ మడికొండ వెంకటేష్, రామడుగు బుచ్చయ్య మరియు చంద్రయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు

# వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మ

**-వీర తెలంగాణ నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ.**
**-సాయుధ తెలంగాణ పోరాట ఫలితమే భూ ఎజెండా.**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ నలభై ఒకటవ వర్ధంతి సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కామ్రేడ్



చాకలి ఐలమ్మ చూపిన తెగువ ధైర్యం ఆనాటి పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. నైజాం సర్కార్ తన భూమిలో పంటను బలవంతంగా ఎత్తుకెళుతున్న తీరుకు నిరసనగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ అండతో తన పంటను కాపాడుకోవడానికి ఐలమ్మ చేసిన పోరాటం పాల్గొన్న ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చిందని తనను తన కుటుంబాన్ని నైజాం మూకలు చిత్రహింసలకు గురిచేసిన ఏ మాత్రం భయపడకుండా తెగించి పోరాటం చేసిందని అన్నారు. ఐలమ్మ తన పంట



కోసం సాగించిన పోరాటం మహత్తర తెలంగాణ ఉద్యమానికి ఊపునిచ్చిందని ఎంతోమంది కౌలు రైతులు, పేద రైతులు తమ పంటను రక్షించుకోవడానికి నైజాం నవాబు అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటంలోకి వచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల హోదాలలో ఉన్న నాయకులు రజక కుల బాంధవులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాటాలు త్యాగాలు చిరస్మరణీయం

జగిత్యాల, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి చోసం తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు త్యాగాలు చిరస్మరణీయం అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి (చిట్యాల) ఐలమ్మ చూపించిన తెగువ తెలంగాణ ధీరత్వానికి తార్కాణం అని బహుజన పోరాట పటిమకు ప్రతీక అని వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



సందర్భంగా ఆమెకు ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఐలమ్మ ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అందించే నిజమైన ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ ముకేశ్ ఖన్నా కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్ నాయకులు గిరిధర్ కప్పల శ్రీకాంత్ పెద్దింటి రాజు మల్లేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శేరిపల్లి మహేష్ రెడ్డి

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10



టేక్మాల్ మారుమూల ప్రాంతం నుండి చిన్న రైతు కుటుంబంలో పుట్టిన మహేష్ రెడ్డి అంచలంచెలుగా ఎదుగుతూ మండల అధ్యక్షునిగా, జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదగడం గర్వించదగ్గ విషయం. పదవులు చేసే పనిని బట్టి వస్తాయని, పదవులకు వన్నెతె ఇవ్వడం వ్యక్తిగత విషయం అని ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మహేష్ రెడ్డి మాట్లాడారు. నాపై నమ్మకం ఉంచి నన్ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం కోసం సహకరించిన, మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి, మైనంపల్లి హనుమంతరావు, రోహిత్ రావు గారికి, ఎంపీ సురేష్ షెట్కార్ , మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి రావడానికి సహకరించారని, ఎన్ ఎస్ యు ఐ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మండల స్థాయిలో కాలేజీ స్థాయిలో ఎన్ఎస్ యుఐ కమిటీలు ఏర్పాటు చేయడం కోసం తాను నిరంతరం కష్టపడుతున్నానని, అన్ని కాలేజీలో యూనియన్లు వేసిన తర్వాత ఒక తాటిపై తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



ముధోల్:10సెప్టెంబర్(తెలంగాణ పత్రిక) :

మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 41 వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం నాయకులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమన్నారు. ఆమె స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బీ.పోతన్న యాదవ్, మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, మదన్ మోరే, రజక సంఘ సభ్యులు నర్సయ్య, గంగాధ, జగన్, మహేష్,రమేష్,బాలు తోపాటు తదితరులు పాల్గొన్నారు..

# పురాణం సురేష్‌ను సన్మానించిన జర్నలిస్టులు, నాయకులు

**-జర్నలిస్టుల జేఏసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమితులైన పురాణం సురేష్‌కు శాలువాతో ఘన సన్మానం**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 10

జర్నలిస్టుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియమితులైన పురాణం సురేష్‌ను జిల్లా రిపోర్టర్ గంగాధరి సురేష్, మండల్ రిపోర్టర్ బలసు రంజిత్, కాంగ్రెస్ నాయకుడు ఏనుగుల రాజు, పల్లెర్ల పవన్, రామిడి రాజు, నీలి శేఖర్ తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, పాత్రికేయుల హక్కుల పరిరక్షణ కోసం పురాణం సురేష్ మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా బాధ్యతలు అప్పగించిన జేఏసీ నాయకత్వానికి పురాణం సురేష్ కృతజ్ఞతలు తెలుపుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఇస్రోలో శిక్షణకు సిరిసిల్ల యువకుడు

-వీఎస్ఎస్‌సీలో సిరిగిరి తేజస్విన్ వర్మ ఎంపిక.
-ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో ప్రతిభకు దక్కిన అవకాశం

తెలంగాణ పత్రిక సిరిసిల్ల సెప్టెంబర్ 10



అంతరిక్ష రంగంలో దేశానికి సేవలందిస్తున్న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో సిరిసి ల్ల యువకుడు సిరిగిరి తేజస్విన్ వర్మ శిక్షణకు ఎంపికయ్యారు. ఇస్రోకు చెందిన ప్రతిష్టాత్మక విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ , తిరువనంతపురంలో ఏరోస్పేస్ ఇంజనీర్గాగా ఆయన ఎంపిక య్యారు. ఈ మేరకు వీఎస్ఎస్‌సీ అధికారులు తేజస్విని వర్మకు ఆఫర్ లెటర్ అందజేశారు. చెన్నై ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కాలేజీలో విద్యాభ్యాసం చేసిన సిరిసిల్ల పట్టణానికి చెందిన తేజస్విని వర్మ చెన్నైలోని ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్/ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విద్యను అభ్యసించారు. ఇంజినీరింగ్ విద్య పూర్తిచేసిన అనంతరం ఏరోస్పేస్ రంగంలో తన ప్రతిభను చాటుకునే దిశగా ముందుకు సాగుతున్న ఆయనకు ఇస్రోలోని వీఎస్ఎస్‌సీలో శిక్షణకు ఎంపిక కావడం కీలకమైన మైలురాయిగా నిలిచింది. సిరిసిల్లకు చెందిన యువకుడు దేశంలోని ప్రతిష్టాత్మక అంతరిక్ష పరిశోధనా సంస్థలో శిక్షణకు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. తేజస్విని వర్మ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి అంతరిక్ష రంగంలో దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు. యువతకు ఆయన ఎంపిక స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు.

## చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతి వేడుక




పాలకుర్తి, తెలంగాణ పత్రిక, సెప్టెంబర్ 10:

వీరనారి చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ధైర్యాన్ని స్మరించుకున్నారు. ప్రజల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత సంపత్, ఆత్మ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మార్కెట్ చైర్మన్ లావుడియా మంజుల, ఎండి మదర్, కమ్మగాని నాగయ్య, అబ్బుసలి, మజ్జిగ శ్రీశైలం, సలీం, దోతి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై నిరసన తెలిపిన రైతన్నలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ రైతులు ఆగ్రహించారు లింగన్నపేట లోని సబ్ స్టేషన్ దగ్గర కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు రైతులు మాట్లాడుతూ కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని, లోవోల్టేజీతో వ్యవసాయ మోటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నాయని వాపోయారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రైతులతో మాట్లాడి నిరసనను శాంతింపజేశారు డిఈ తో ఎస్సై ఫోన్ లో మాట్లాడగా రెండు రోజులలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు రైతుల నిరసన దగ్గరికి చేరుకొన్న ఏఈ ఆనంద్ నాణ్యమైన కరెంట్ను సరాఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన కార్యక్రమాన్ని విరమించారు ఈ నిరసనలో గాండ్ల రాజాం, సందీప్ రెడ్డి, మెతుకు రాజు, పత్తేశీ ఆంజినేయులు, కొండం ఎల్లం, గుమ్మడి భిక్షపతి, మేకల నారాయణ, పాతూరి బాల్ రెడ్డి,మంద రవీందర్, శాదల రామచంద్రం, బండ దేవరాజు, రాజి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల హక్కుల సాధనే యూనియన్ ధ్యేయం

-టీ యు డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి

టేక్మాల్, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10






టేక్మాల్. జర్నలిజం రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు, వృత్తిపరమైన భద్రత చాలా ముఖ్యమని, పాత్రికేయుల హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా ఉండాలని తెలంగాణ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యూ జె మెదక్ జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి పిలుపు నిచ్చారు. గురువారం టేక్మాల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ జర్నలిస్టుకు చేర్చడంలో యూనియన్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. సంఘటితంగా ఉన్నప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుం దని, మన గొంతు బలపడుతుందని తెలిపారు. నేడు చేపట్టిన సభ్యత్వ నమోదు కేవలం ఒక సంప్రదాయం కాదని, అది జర్నలిస్టుల బలాన్ని చాటే ఐక్యతా వేదిక అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సకాలంలో హాజరై సభ్యత్వ నమోదు ప్రక్రియలో ఉత్సాహంగా పాలుపంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ప్రెస్ క్లబ్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, జిల్లా నాయకులు ఆనంద్, సుభాష్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు యా దయ్య విలేకరులు కృష్ణ, రమేష్, నాయికోటి వెంక టేష్, పవన్, రాజు నాయక్, సుధాకర్, అశోక్, రాము సొంగ సాయిలు దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు

## మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేసే చర్యలు వేగవంతం చేయాలి







-లక్ష్మీదేవిపల్లిలోని కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే అంశంపై క్షేత్రస్థాయి పరిశీలన.
-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

చుంచుపల్లిలో విజయ డెయిరీ కోసం ఇప్పటికే స్థలం కేటాయించినందున, ఆ స్థలంలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు లక్ష్మీదేవిపల్లిలోని ప్రస్తుత విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రం ఉన్న స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సి ఉన్నందున, కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందులో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే అంశంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రతిరోజూ జరుగుతున్న పాల సేకరణ, శీతలీకరణ ప్రక్రియ, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, పరికరాల పనితీరు తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం పరిధిలో సుమారు 30 గ్రామాలకు చెందిన 400 మంది రైతులు పాల సేకరణకు అనుసంధానమై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 500 లీటర్ల వరకు పాలు సేకరిస్తుండగా, పాల ఉత్పత్తి అధికంగా ఉండే సీజన్‌లో రోజువారీ సేకరణ సుమారు 4,000 లీటర్ల వరకు పెరుగుతుందని వివరించారు. ఉదయం, సాయంత్రం నిర్ణీత సమయాల్లో పాలను సేకరించి ఖమ్మం డెయిరీకి తరలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ కేంద్రంలోని కూలింగ్ ట్యాంక్, స్టోరేజ్ వ్యవస్థ, కంప్రెసర్ తదితర పరికరాలను పరిశీలించారు. ప్రస్తుత భవనం, పరికరాల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అంశంపై అధికారులతో చర్చించారు. చుంచుపల్లిలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్థలాన్ని గుర్తించి, విజయ డెయిరీ అధికారులకు సూచించినందున, కేంద్రం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. రైతులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా కేంద్రాన్ని ఏర్పాటు చేసి, పాల సేకరణ శీతలీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కేంద్రాన్ని మార్చే సమయంలో పాల సేకరణకు ఎలాంటి అంతరాయం కలగకుండా, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన కేంద్రం అందుబాటులోకి వచ్చిన తర్వాత రైతులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, అదే సమయంలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు కూడా ప్రయోజనం కలిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేసే పనులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ పరిశీలనలో లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, విజయ డెయిరీ మేనేజర్ సౌజన్య, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమంపై కాంగ్రెస్ వైఖరి ఏమిటి

-ఎస్సీ డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి
-బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

నంగునూరు, సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక):



దళితుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నాయ కులు ఆరోపించారు. ఎస్సీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు గౌరవం కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. దళిత బంధు పథకం ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచారని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించి దళితుల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. దళిత బంధు కింద రూ.12 లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలపై కూడా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. దళితుల పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. దళితుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఎర్రవెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన కార్యక్రమంపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ నాయకులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సంబంధించిన అంశంలో బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికే వివరణ ఇచ్చి క్షమాపణ చెప్పారని అన్నారు. అయినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సభ నుంచి సస్పెండ్ చేయడం సరికాదని పేర్కొన్నారు. కేసీఆర్ ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గౌరవం ఇవ్వడం లేదని ఆరోపించారు. అంబేద్కర్ భవన్‌ను ఉపయోగించ కుండా ఉంచడం దళిత సమాజాన్ని అవమాని ంచడమేనని విమర్శించారు. దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమం కోసం ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ఎస్సీలకు ఎవరు అండగా ఉన్నారో, ఎవరు నిర్లక్ష్యం చేస్తున్నారో ప్రజలకు తెలుసని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ పంగ కుమార్, తాజా మాజీ ఎంపీటీసీ జాజాల సుమలత చందు, బీఆర్ఎస్వీ నంగునూరు మండల కో-ఆర్డినేటర్ తప్పెట పరశురాములు, సిద్దిపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, నంగునూరు గ్రామ 14వ వార్డు సభ్యురాలు వానరాశి అనిత చంద్రమౌళి, దేవులపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తాత్కలిగా మట్టి రోడ్డు పూర్తి చేసి బస్సుల రవాణా కొనసాగించాలి.. నిమ్మల తిరుపతి గౌడ్

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ కు అభ్యర్థన
-సనుకులంగా స్పందించిన ప్రభుత్వ విప్ జిల్లా అధ్యక్షుడు





గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు నత్త నడకన నడుస్తున్నాయి గతంలో తాత్కాలికంగా బస్సుల రవాణా కోసం మట్టి రోడ్డును పోశారు ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డు పూర్తిగా కొట్టుకపోవడంతో రవాణా పూర్తిగా ఆగిపోయింది సదర్ కాంట్రాక్టర్ తాత్కాలికంగా ద్విచక్ర వాహనాలకు పోయేగా విధంగా మట్టినీ పోసిన బస్సు సౌకర్యం లేకపోవడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో గురువారం రోజున కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించారు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడానికి సమయం పడుతుండడంతో బస్సుల రవాణా కోసం కృషి చేయాలని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తో తిరుపతి గౌడ్ ఫోన్ లో మాట్లాడగా వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ జిల్లా అధ్యక్షులు సదర్ కాంట్రాక్టర్ కు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ మట్టి రోడ్డుపై బస్సులు నడిచే విధంగా చూడాలని తెలిపారు అడగగానే సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తిరుపతి గౌడ్. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్యాల రాజ్ వీర్ మండల ఉపాధ్యక్షులు తహేర్, కార్యదర్శి తాజ్ యువ నాయకుడు దేశెట్టి రాజశేఖర్ మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్ జిల్లా జేఏసీ కన్వీనర్ అబ్దుల్ మజర్ మాల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం గ్రామ విలేజ్ కమిటీ అధ్యక్షులు సిరిపురం రవి గ్రామస్తుడు బోయనగారి లింగం తదితరులు ఉన్నారు

# నర్మెటలో జై గౌడ్ ఉద్యమ గ్రామ కమిటీ ఏర్పాటు

-గౌడుల ఐక్యత, హక్కుల సాధనకు కృషి



నంగునూరు, సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో జై గౌడ్ ఉద్యమం గ్రామ కమిటీని గురువారం ఏర్పాటు చేశారు. గ్రామ గౌడ సంఘం సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జై గౌడ్ ఉద్యమం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంధపు హరి గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. నెమలి సుభాష్ గౌడ్, ముస్మిర్ పరశురాం గౌడ్, మహేంద్ర గౌడ్ తదితరుల సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు. గ్రామ అధ్యక్షుడిగా గోనెపల్లి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షుడిగా బొలగం నరసింహులు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బందారం యాదగిరి గౌడ్, సహాయ కార్యదర్శిగా వడ్లకొండ రాజు గౌడ్, ప్రచార కార్యదర్శిగా బందారం నరసింహులు గౌడ్ ఎన్నికయ్యారు. యూత్ అధ్యక్షుడిగా దమ్మక్కపల్లి రాజు గౌడ్, ఉపాధ్యక్షుడిగా వడ్లకొండ పరశురాం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పరకాల ప్రశాంత్ గౌడ్, సహాయ కార్యదర్శిగా దమ్మక్కపల్లి విజయ్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. గౌడ పెద్దలను గౌరవిస్తూ యువతకు ప్రాధాన్యత కల్పించాలని నాయకులు అన్నారు. యువతను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడం ద్వారా గౌడుల ఐక్యతను మరింత బలోపేతం చేయాలని సూచించారు. గౌడుల అభివృద్ధి, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. రాజకీయ అవకాశాలను పెంచేందుకు కృషి చేస్తామని చెప్పారు. గౌడ సామాజిక వర్గం నుంచి మరింత మందిని చట్టసభలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో కమిటీలను పునర్వ్యవస్థీకరించనున్నట్లు తెలిపారు. ఉద్యమం కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇస్తామని చెప్పారు. కొత్తవారికి కూడా అవకాశం కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. గౌడ పెద్దలు, యువత, మహిళలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రచార విభాగాలతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన నర్మెట గౌడ సంఘం సభ్యులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ కొనసాగించాలి

-గ్రామాభివృద్ధికి సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు సమన్వయంతో పనిచేయాలి
-ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్




పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)

ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను కొనసాగించాలని ఉపసర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు పరస్పర సమన్వయంతో పనిచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో కార్తీక్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కొందరు సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను తొలగించాలని కోరుతూ కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించడం బాధాకరమన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఉపసర్పంచ్‌లు సర్పంచ్‌లతో కలిసి కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఉపసర్పంచ్‌లకు గౌరవ వేతనం, విధులు, అధికారాల వంటి అంశాలపై గతంలో పెద్దగా స్పందించని వారు ప్రస్తుతం కేవలం చెక్ పవర్‌ను తొలగించాలని కోరడం సమంజసం కాదని కార్తీక్ అన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపసర్పంచ్‌ల చెక్ పవర్ అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామపంచాయతీల్లో పారదర్శక పాలన, అభివృద్ధి కోసం సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు కలిసి పనిచేయాలని సూచించారు. అవినీతికి పాల్పడే ప్రజాప్రతినిధులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజాయితీగా పనిచేస్తున్న ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ ఉండటం వల్ల గ్రామపంచాయతీల ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకతకు అవకాశం ఉంటుందని కార్తీక్ పేర్కొన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తున్న మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు జంగా అనిల్, రాష్ట్ర కార్యదర్శి ఎరుకల పల్లవి, జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు పంబాల రాజు, కమాన్‌పూర్ మండల అధ్యక్షుడు వడ్నాల శ్రీను, అంతర్గాం మండల అధ్యక్షుడు లగిశెట్టి రాకేష్, పాలకుర్తి మండల అధ్యక్షురాలు వడ్నాల జ్యోతి రాజు, ఎలిగేడు మండల అధ్యక్షుడు శివకృష్ణ, ధర్మారం మండల అధ్యక్షుడు బోనగిరి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లెక్కలు తేల్చుకోకపోతే బొక్క బోర్లా పడతాం

-బీసీలు బానిసత్వాన్ని విడిచి విముక్తి ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలి
-ఓబిసి కుల గణన చేయాల్సిందే
-కేంద్రం కుట్రలను ఎండగట్టేశీ దుకే ఓబీసీల సమావేశాలు
-విశ్రాంత ప్రొఫెసర్ జాతీయ జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజం అధ్యక్షులు కే మురళి మనోహర్





పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక )

ఓబిసిల సామాజిక అభివృద్ధికి కేంద్రం అడ్డుకుంటుందని జనగణలలో కుల గణన చేస్తే కేంద్రం రాజ్యాధికారం వదులుకోవాల్సి వస్తుంద నే భయంతో ఓబీసీల వాటా తేల్చకుండా అడ్డుకుంటున్నారని కాకతీయ యూనివర్సిటీ విశ్రాంతి ప్రొఫెసర్ జాతీయ జ్యోతిరావు పూలే సత్యశోధక అధ్యక్షులు కే మురళి మనోహర్ మరియు ప్రొఫెసర్ తిరునగరి శేషులు అభిప్రాయపడ్డారు. గురువారం పెద్దపల్లిలో బహుజన ప్రజాస్వామిక వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగిన ఓబీసీల రౌండ్ టేబుల్ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై జనగణలలో కులగనన మరియు భవిష్యత్తు బిసి ఉద్యమ కార్యచరణ పై ప్రసంగించారు.వెనుకబడిన వర్గాల వారి లెక్కలు తేల్చకపోవడం వల్ల ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా పారిశ్రామికంగా విద్యాపారంగా ఉద్యోగ పరంగా అనేక రంగాలలో వెనుకబడి పోతున్నామని పేర్కొన్నారు కేంద్రం ఇప్పటికైనా డ్రాప్ డౌన్ పద్ధతిలో కుల గణన చేసి ప్రతి కులానికి క్యాస్ట్ కోడ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు కుట్రపూరితంగానే ఓబీసీల లెక్కలు తేల్చకుండా కేంద్రం అణచి వేస్తుందని ఆరోపించారు బీసీలు తనకు తాను బానిసత్వంలోకి లొంగిపోతూ రాజ్యాధికారం ఇతరుల చేతిలో పెడుతున్నారని వారు ఆవేదన చెందారు బీసీలు బానిసత్వ భావజాలం విడిచిపెట్టి విముక్తి ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని కోరారు బలమైన బీసీ ఉద్యమ నిర్మాణానికి తెలంగాణ నేల కదులుతుందని భవిష్యత్తు బీసీ ఉద్యమ విస్పోటంలో పెద్దపెల్లి జిల్లా ఉద్యమానికి కీలక భాగస్వామ్యం కానుంది ఆశాభావం వ్యక్తం చేశారు తాడూరి శ్రీమన్నారాయణ స్థాపించిన బహుజన ప్రజాస్వామిక వేదిక నిర్మాణాత్మకమైన బీసీ ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు కులాల వైశ్యమ్యాల తో బీసీలు అస్తిత్వాన్ని కోల్పోతున్నారని పేర్కొన్నారు తెలంగాణ ఉద్యమంలో వెనుకబడిన వర్గాల వారి త్యాగాల వల్లనే రాష్ట్రం ఆవిర్భవించిందని తెలిపారు రాష్ట్రంలో 56% ఉన్న బీసీలు రాజ్యాధికారంలో వాటా దక్కే వరకు అస్తిత్వ ఉద్యమాలు చేయవలసిందిగా పిలుపునిచ్చారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగున బీసీలను అణిచివేస్తున్నాయని అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆశపడి సామాజిక అభివృద్ధి లేకుండా ఆర్థిక అనిచి వేతకు నెట్టు వేయబడుతున్నారని అన్నారు ప్రభుత్వ ఉచిత పథకాలకు ఆశాజీవులుగా బీసీలు నిలిచిపోయార నిజిల్లా స్థాయిలో జరిగిన ఈ సమావేశానికి అనేక బీసీ సంఘాలతో పాటు కుల సంఘాల ప్రతినిధులు విద్యార్థులు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక రంగాలకు చెందిన బీసీలు పాల్గొని భవిష్యత్తు జన గణనలో కులగలను చేపట్టే వరకు అంకిత భావంతో ఉద్యమం చేస్తామని ఢిల్లీ పీఠం కదిలేలా ప్రజల ఆందోళన చేస్తామన్నారు ఈ కార్యక్రమం లో అనేక మంది ఉద్యమ నాయకులు తదితరులుపాల్గొన్నారు

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

- మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి..
- రాత్రి 10 గంటల తర్వాత స్పీకర్లకు అనుమతి లేదు
- సీఐ బాబులాల్



ఆత్మకూరు: సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక):

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని ఆత్మకూరు సీఐ జి. బాబులాల్ సూచించారు. గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో మండలంలోని వివిధ గ్రామాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపం ఏర్పాటు చేసే స్థలానికి సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని తెలిపారు. డీజేలకు అనుమతి లేదని, స్పీకర్లను రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, జూదం లేదా ప్లేయింగ్ కార్డ్స్ వంటి కార్యకలాపాలకు తావివ్వరాదన్నారు. మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని, తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్ ద్వారా గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సీఐ బాబులాల్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ది చెరగని ముద్ర

-వెట్టి చాకిరి, విముక్తి కోసం పోరాడిన యోధురాలు
-రజక వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ 41వ వర్ధంతి
-ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్



పాలకుర్తి/తొర్రూర్) తెలంగాణ పత్రిక (ప్రతినిధి పున్నం సారయ్య



తొర్రూర్ ; వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఆర్‌డబి గెస్ట్ హౌస్ లో రజక వృత్తి దారులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పున్నం సారయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపాలిటీ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చెరగని ముద్ర వేసిన గొప్ప మహిళా యోధురాలని అన్నారు. సామాజిక అన్యాయం, జమీందారీ వ్యవస్థ, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడి అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.ఉద్యమ నాయకురాలు వీరనారి చాకలి ఐలమ్మ పాలకుర్తి గడ్డ పై జన్మించడం గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ రజక సంఘం మండలాద్యక్షు నిమ్మల.సోమయ్య, కార్యదర్శి పొడగంటి శేఖర్ ,పట్టణ అధ్యక్షుడు చింతల. రాజు, కార్యదర్శి చింతల .మధు, నాయకురాలు ఓరుగంటి చైతన్య,నాయకులు ఓరుగంటి . ప్రవీణ్, మడిపెద్ది కార్తిక్, కొండ్రతి రామక్రిష్ణ,సైదులు,రాకున్నా, శ్రీకాంత్, శ్రీనివాస్,బిక్షం , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన తండ్రీ తనయుడు

పాలకుర్తి, సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక)



హన్మకొండ జిల్లా స్థాయి యోగ అసోసియేషన్ వారు సోము, మంగళ వారాలలో నిర్వహించిన యోగ పోటీల్లో భాగంగా 35-45 మధ్య వయసు క్యాటగిరిలోకంచర్ల. ఆంజనే యులు బంగారు పథకం, 8-10 వయసు క్యాటగిరిలో సత్య హృషీకేష్ 3వ బహు మతి గెలుచుకొని ఇద్దరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. గూడూర్ వాస్తవ్యులు కీ.శే కంచర్ల సత్తయ్య చిన్న కుమారుడు ఆంజ నేయులు గ ప్రస్తుతం హ్యాపీ లివింగ్ అకాడెమీ ఫౌండర్ గా భాధ్య తలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పర్యవేక్షకులు బొలిశెట్టి కమలాకర్ హనుమకొండ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు బాల్నే శ్రీధర్ కమలా కిషన్ పాల్గొని బహుమతులను అందించారు. యోగాలో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## డీజే నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

- ముథోల్ ఎస్సై బిట్ల పెర్సిస్



ముథోల్: 10సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

రాబోయే వినాయక చవితి ఉత్సవాలకు డీజే నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ముథోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కి డీజే నిర్వాహకులకు పిలిపించి పలు సలహాలు, సూచనలు చేశారు. డీజే సౌండ్ వల్ల ప్రజలకు,వృద్ధులకు చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా చూసుకో వాలన్నారు. అనుమతి లేకుండా డీజే లు నిర్వహించడం,నిబంధనల మేరకు సౌం డ్ ఉపయోగించాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని సూచించారు. మహారాష్ట్ర డీజేలకు అనుమతి లేదన్నారు.ప్రశాంతమైన వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## రేషన్ డీలర్ ఎడవెల్లి దయాకర్ కు నివాళులర్పించిన సంఘం నాయకులు



పాలకుర్తి, సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ ఎడవెల్లి దయాకర్ అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం వారి నివాసానికి తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు కలిసి దయాకర్ పార్థ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పాలకుర్తి డిటి దేవనాయక్,పాలకుర్తి మండల సంఘం అధ్యక్షులు చౌడారపు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి యాక య్య, కమ్మగాని రమేష్ గౌడ్, బోనగిరి నారాయణ, నాసం మధుసూదన్, గుగ్గిళ్ళ రామస్వామి, గాదరి ఆంజనేయులు, కొడిశాల బాబు, రాఘవులు, కుమార్, పార్వతి, హత్య రామ్ నాయక్, డీలర్లు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా దేవులపల్లి రాజేందర్



నంగునూరు, సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక):

ఎమ్మార్పీఎస్ తెలంగాణ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా నంగునూరు గ్రామానికి చెందిన దేవులపల్లి రాజేందర్ మాదిగ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు కేదాస్ మోహన్ నాయకత్వంలో జిల్లా కమిటీని ప్రకటించారు. రాజేందర్ గతంలో జిల్లా ఉపాధ్యక్షునిగా, జిల్లా అధికార ప్రతినిధిగా సేవలందించారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకత్వం తెలిపింది. కొత్తగా ఎన్నికైన రాజేందర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. సిద్ధిపేట జిల్లాలో మాదిగలపై ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి న్యాయపరంగా పోరాడతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో పోలాల అమావాస్య వేడుకలు







-రంకెలేసిన బసవన్న మురిసిన రైతన్న

తానూర్:10సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

పోలాల అమావాస్య సందర్భంగా మండలంలో గురువారం బసవన్నల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. మండలంలో ఉదయం నుంచి ఎడ్లను పోటీపడి అలంకరించారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో పెద్ద ఎత్తున డబ్బు చప్పుళ్ల ,భజనల,మధ్య ఎద్దులతో "పార్వతి పతి హర హర మహాదేవ శంభో శంకర "అంటూ శోభయాత్ర నిర్వహించారు. బసవన్నలకు ప్రత్యేక పూజలు చేశారు. తరువాత ఊరేగింపుగా తరలి వెళ్లి గ్రామదేవతలు, హనుమాన్ ఆలయం చుట్టూ తిప్పారు. అనంతరం ఆడబిడ్డలు మంగళహారతి ఇవ్వగా రైతులు నైవేద్యాలు సమర్పించారు. తర్వాత బంధువులు కుటుంబ సభ్యులు వ్యవసాయ కూలీలతో సహపంక్తి భోజనం చేశారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగించాలి

-ఎస్పీ రోహిత్ రాజు,

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ నందు గురువారం నాడు టెక్ టీమ్ ఆపరేటర్స్, సైబర్ వారియర్స్ కు వివిధ పోలీసింగ్ వెబ్ అప్లికేషన్ల పై ప్రత్యేక శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ హాజరై శిక్షణను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీసీటీఎన్ఎస్ 2.0, క్రై-మాక్, ఐసీజేఎస్, టీఎస్-కాప్స్, డయల్-100, ఎఫ్ఆర్ఎస్, ఎంటర్‌ప్రైజ్ చెక్, ఈ-సాక్ష్య, సైక్యాప్స్, డోపామ్స్, ఎన్‌సీఆర్‌పీ, ఐరాడ్, సమన్వయ పోర్టల్, సీఈఐఆర్, దర్పణ్, సహయోగ్, వాత్సల్య, జిఆర్ఎం, ఎంఆర్ఎఫ్, నాట్ గ్రిడ్, గాండీవ తదితర వెబ్ అప్లికేషన్ల పై సిబ్బందికి శిక్షణ అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్ధవంతంగా వినియోగిస్తూ కేసుల దర్యాప్తు, నేరస్థుల గుర్తింపు, సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ సాక్ష్యాల సేకరణలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేసి, సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని టెక్ టీమ్ ఆపరేటర్లు, సైబర్ వారియర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటి కోర్ సీఐ రాము, సైబర్ సెల్ సీఐ జితేందర్, సిఐలు రమాకాంత్, లక్ష్మి, పోలీసు అధికారులు, టేక్ టీం ఆపరేటర్స్, సైబర్ వారియర్స్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ప్రాణం అమూల్యమైంది ఆత్మహత్యల నివారణకు సమిష్టి కృషి అవసరం

జగిత్యాల, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):







ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి సుజాత ఆదేశాలతో ప్రభుత్వ మెడికల్ కాలేజీ జగిత్యాల వైద్య విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా "ఆత్మహత్యపై దృక్పథాన్ని మార్చడం" అనే సందేశంతో మానసిక ఒత్తిడి నిరాశ ఆందోళన వంటి సమస్యలను ముందుగానే గుర్తించడం బాధలో ఉన్నవారిని ప్రేమగా పలకరించడం వారి మాటలను ఓపికగా వినడం ద్వారా వారికి మానసికంగా అండగా నిలవాల్సిన ఆవశ్యకతను గురించి వివరించారు. ఆత్మహత్యకు సంబంధించిన ఆలోచనలతో బాధపడుతున్న వ్యక్తులను ఒంటరిగా వదిలివేయకుండ కుటుంబ సభ్యులు స్నేహితులు మరియు ఆరోగ్య నిపుణుల సహాయం పొందేలా ప్రోత్సహించాలని సూచించారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సహాయం కౌన్సెలింగ్ కోసం (టెలీ-మానస్) టోల్‌ఫ్రీ నంబర్ 14416ను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి ప్రాణం ఎంతో విలువైనదని ఆత్మహత్యలను నివారించేందుకు కుటుంబం విద్యాసంస్థలు వైద్య సిబ్బంది సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుభాష్, డాక్టర్ శ్రీనివాస్, సైకియాట్రిస్ట్ డాక్టర్ సాకేత్ రెడ్డి, ఎన్సీడీ జిల్లా కో-ఆర్డినేటర్లు మురళీధర్ శ్యాంసుందర్ వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను అధికారిక తెలంగాణ దినోత్సవంగా నిర్వహించాలి

-తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన మండల బిజెపి నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10





గౌరవనీయులైన
తహసీల్దార్ / మండల రెవెన్యూ అధికారి గారికి
_____ మండలం,
_____ జిల్లా, తెలంగాణ.

విషయం:

సెప్టెంబర్ 17ను అధికారికంగా "తెలంగాణ విమోచన దినోత్సవం"గా నిర్వహించడం మరియు తెలంగాణ విమోచన చరిత్రను శాశ్వతంగా పరిరక్షించేందుకు "తెలంగాణ సప్త సంకల్పాలు" అమ
చేయవలసిందిగా విజ్ఞప్తి.

మహోదయా / మహోదయ,

1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరువలేని మహోన్నతమైన రోజు. నిజాం నిరంకుశ
రజాకార్ల దురాగతాలు, జమీందారీ-జాగీర్దారీ దోపిడీ నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి
భారతదేశంలో విలీనమైన చారిత్రక సందర్భానికి ఈ రోజు ప్రతీక.

ఈ విమోచన కోసం అనేకమంది రైతులు, మహిళలు, యువకులు, సామాన్య ప్రజలు పోరాడి ప్రాణత్యాగాలు చేశారు. భారత ఐక్యత కోసం ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన రాజకీయ సంకల్పం, భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ పోలో ఈ చారిత్రక పరిణామంలో కీ
పోషించాయి.

ఈ చరిత్రను భావితరాలకు అందించడం కేవలం రాజకీయ అంశం కాదు — తెలంగాణ చరిత్రను పరిరక్షించడం, అమరవీరుల త్యాగాన్ని గౌరవించడం, జాతీయ సమైక్యతను బలోపేతం చేయడ

ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ తరపున "తెలంగాణ సప్త సంకల్పాలు" మీ దృష్టికి తీసుకువస్తున్నాము.

తెలంగాణ సప్త సంకల్పాలు

1. సెప్టెంబర్ 17 – అధికారిక తెలంగాణ విమోచన దినోత్సవం
ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17ను "తెలంగాణ విమోచన దినోత్సవం"గా రాష్ట్ర ప్రభుత్వం అధికా
నిర్వహించాలి. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించాలి.

2. సర్దార్ వల్లభభాయ్ పటేల్ – "స్టాట్యూ ఆఫ్ లిబరేషన్ – తెలంగాణ"
హైదరాబాద్ విమోచనలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు హైదరాబాద్‌లో
"స్టాట్యూ ఆఫ్ లిబరేషన్ – తెలంగాణ" నిర్మించాలి. అది తెలంగాణ విముక్తికి, భారత ఐక్యతకు ప్రతీకగా నిలవాలి.

3. "హైదరాబాద్-తెలంగాణ విమోచన మ్యూజియం" ఏర్పాటు
హైదరాబాద్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో "హైదరాబాద్-తెలంగాణ విమోచన మ్యూజియం
ఏర్పాటు చేయాలి. నిజాం పాలన, రజాకార్ల దురాగతాలు, ప్రజాపోరాటాలు, ఆపరేషన్ పోలో,
హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనానికి సంబంధించిన చారిత్రక ఆధారాలను పరిరక్షి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు, బీజేపీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కి వినతి పత్రం అందించారు ఈసందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు అత్యంత విశిష్టమైన స్థానం ఉంది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం, రజాకార్ల దమనకాండను ఎదురించి సాధించిన విమోచనం, వేలాది మంది ప్రజల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమైన చరిత్ర. అందువల్ల సెప్టెంబర్ 17ను కేవలం ఒక తేదీగా కాకుండా, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని గుర్తుచేసే అధికారిక తెలంగాణ దినోత్సవంగా ఘనంగా నిర్వహించాలని కోరారు అంతేకాకుండా తెలంగాణ విమోచన చరిత్రను భావితరాలకు అందించేందుకు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా వేదికలలో చరిత్రపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, తెలంగాణ సప్త సంకల్పాలను అమలు చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణ విమోచన చరిత్రను రాజకీయాలకు అతీతంగా గౌరవించడం, అమరుల త్యాగాలను స్మరించుకోవడం, చారిత్రక వాస్తవాలను భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత. కావున సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ దినోత్సవంగా నిర్వహించడంతో పాటు, తెలంగాణ సప్త సంకల్పాలను అమలు చేసి తెలంగాణ విమోచన చరిత్రను శాశ్వతంగా పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ ధార్మిక సెల్లు జిల్లా అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి జమున ఉపాధ్యక్షులు యలేందర్ నర్సింలు కార్యదర్శి రాజు నాయకులు సర్వోత్తమ్ శ్రీనివాస్ దేవా గౌడ్ సత్యనారాయణ రవీందర్ నర్సింలు శ్రీనివాస్ గౌడ్ తిరుపతి మహేష్ దేవేందర్ యాదవ్ దేవేందర్ నాయక్ చంద్రం యాదవ్ రాజేష్ నవీన్ దేవయ్య నాయకులు పాల్గొన్నారు.

# నామాపూర్ ప్రాథమిక పాఠశాలకు పర్నిచర్ సామాగ్రి బహూకరణ

-ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ మన్నే ఉపేందర్

పాపన్నపేట, సెప్టెంబర్ 10:(తెలంగాణ పత్రిక)




మండల కేంద్రమైన నామాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు అమెరికాలో నివసించే ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ మన్నే ఉపేందర్ గురువారం ఫర్నిచర్ మరియు ఎలక్ట్రానిక్ సామాగ్రి అయినటువంటి ప్రింటర్, సౌండ్ బాక్స్ ,ప్రొజెక్టర్ అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ , పాఠశాల చైర్మన్, ప్రధానో పాధ్యాయుడు, ఉపాధ్యాయులు, అంగ న్వాడీ టీచర్, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. పాఠశాలకు అదనపు తర గతి గది నిర్మించి, వస్తువులు కూడా అందించిన శాస్త్రవేత్త గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**-కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక 10**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశారు ఇట్టి కార్యక్రమాన్ని బోటని అధ్యాపకులు సూచరన్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు వి.వాణి మరియు ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి విభాగాల వారి ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన మట్టి గణపతి విగ్రహాల తయారీలో కార్యక్రమం నిర్వహించారు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి .విజయలక్ష్మి మాట్లాడుతూ, పర్యావరణహితమైన మట్టి గణేశులను తయారు చేసుకొని పూజించాలని



,నీటి కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షించాలని పిలుపునిచ్చారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ను ఉపయోగించి విగ్రహాలు తయారు చేసినట్లయితే నీటిలో ఉండే జీవకోటి అంతరించిపోయే ప్రమాదం ఉన్నదని తెలియజేశారు. మట్టి గణపతి తయారు చేయడానికి ఉత్సాహంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని,వివిధ రూపాలలో గణేష్ విగ్రహాలను తయారు చేశారు. వివిధ రకాల ఆకులను పువ్వులను బంకమట్టి తో, రసాయన పదార్థాలను వాడకుండా ,ఎకో ఫ్రెండ్లీ గణేశులను తయారుచేసినందుకు, ప్రోత్సాహకంగా విద్యార్థుల విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రభాకర్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. జె .శ్రావణ్ , స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఆది విష్ణు, డాక్టర్ .కేవీ బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, మహేష్, దీపికా భార్గవి శంకర్, ఆకల్య తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి

**-బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలతో ఘనమైన నివాళులు.... బీసీ జేఏసీ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్**

**మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 10 :(తెలంగాణ పత్రిక):-**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి చిట్యాల చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ స్ఫూర్తినిఆ మహనీయురాలి ఆశయ సాధన కొరకు ఆమె పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని నడుంబిగించి పాటుపడుతూ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జనగణలో కులగనకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆగస్టు 14వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ గెజిట్లో పదవ కాలంలో మీరు ఎస్సి నా మీరు ఎస్ టి నా ఇతరులని చేర్చి ఓబీసీలకు సంబంధించిన కాలం లేకపోవడం ఓ బీసీలను లెక్కించకపోవడం మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం చాలా అన్యాయం సిగ్గుచేటు దుర్మార్గం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ని బకాయిలన్నింటిని వెంటనే విడుదల చేయాలి. స్థానిక మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలోని ఐలమ్మ విగ్రహానికి బీసీ జేఏసీ



మిర్యాలగూడ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ భూస్వామ్య దోపిడీ విచివేత అన్యాయానికి ఎదురు నిలిచిన తెలంగాణ పోరాట వీరవనిత వీరవనిత సామాన్య పేద రజక కుటుంబంలో పుట్టిన చాకలి ఐలమ్మ చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఇప్పటికీ అన్యాయానికి తలవంచకుండా హక్కుల కోసం పోరాడారని తెలిపారు అన్నారు ఆ కాలంలో తెలంగాణలో ధరలు భూస్వాముల ఆధిపత్యం కారణంగా పేద రైతులకు కూలీలు బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వ్యక్తి చాకిరి అధిక పనులు భూములపై పెత్తనం వంటి దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఐలమ్మ పోరాటం కీలకపాత్ర పోషించిందని అని అన్నారు తన భూమి హక్కును కాపాడుకోవడానికి భూస్వామ్య శక్తులకు ఎదురునుంచి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ తదియం తెలంగాణ ప్రజలకు నూతన స్ఫూర్తిని తెగవను అందించిందన్నారు ఇక సాధారణ మహిళగా ఉన్నప్పటికీ ఆ కాలంలోని బలమైన భూస్వామ్య వ్యవస్థను ఎదిరించి నిలవడం ధైర్యసాహసాలకు నిదర్శనం అన్నారు ఐలమ్మ పోరాటం మహిళలకు ప్రత్యేకమైన స్ఫూర్తిని అందించిందని బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట విధిరాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వీర నారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని ఆ మహనీయురాలికి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు ఆదర్శంగా నడుంబించి పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన నాయకులు తుపాకుల తుకారాం రజక, తాడూరి సైదులు రజక, యర్రబెల్లి వెంకన్న రజక, సామాజికవేత్త ఉద్యమకారుడు ఎండి మహమ్మద్ కొత్తగూడెం తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక )**

సమానత్వానికి, వీరోచిత పోరాటానికి ప్రతీకగా నిలిచిన చారిత్రక యోధుడు చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపిలుపునిచ్చారు.?రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ఆదేశాల మేరకు, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు తోకలిసి , చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పేదల భూముల కోసం, భుక్తి కోసం ఆమె చేసిన



పోరాటాలు చిరస్మరణీయమని, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి ,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు. వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలులకు నాల్గవ సంతానంగా జన్మించారని, 1940-44 మధ్య



కాలంలో విశ్నూర్ దేశ్ముఖ్ , రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి తెలంగాణ రైతాంగ పోరాటం చేసి విజయం సాధించారని తెలిపారు.?ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం. రవీందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



**-ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు**

**తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(సెప్టెంబర్10):**

గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదలుకానున్న నేపథ్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో గురువారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు ఆదేశాలతో సీఐ తాటిపాముల సురేష్ నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకన్నబాబు మాట్లాడుతూ..వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకో వాలని సూచించారు. ప్రతి మండప నిర్వాహకులు పోలీస్ శాఖ నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని, విద్యుత్ సరఫరా విషయంలో అధికారుల అనుమతితోనే లైటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. సౌండ్ సిస్టమ్ విషయంలో నిబంధనలు పాటించాలని రాత్రి పదిగంటల తరువాత డీజేలు, పెద్దశబ్దంతో కూడిన లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. మత సామరస్యానికి భంగం కలిగించేవిధంగా వ్యవహరించరాదని, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్టులు పెడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గణేష్ మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వాలంటీర్లను నియమించుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున పోలీసులు కేటాయించిన మార్గంలోనే శోభాయాత్ర నిర్వహిం చాలని మద్యం సేవించి గొడవలకు దిగితే చట్టపర ంగా చర్యలు తప్పవని తెలిపారు. ఉత్సవాల సమయ ంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ండా చూడటంతోపాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని డీఎస్పీ వెంకన్నబాబు కోరారు. ఈ సమావేశంలో సిఐ తాటిపాముల సురేష్ గౌడ్, ఎస్సై ఉమా, కానిస్టేబుళ్ల తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి సుందరీకరణ పనులపై ప్రత్యేక దృష్టి




**మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 10:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి, సుందరీకరణలో భాగంగా చేపడుతున్న వివిధ పనులను మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ మరియు మున్సిపల్ కమిషనర్ శ్రీజ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పట్టణంలో జరుగుతున్న సుందరీకరణ పనుల పురోగతిని పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు సూచించారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొలాల అమావాస్య



**ముధోల్:10సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు వివిధ గ్రామాల్లో శు క్రవారం ఎడ్ల పొలాల అమావాస్య పండుగను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ నేస్తమైన బసవన్న లకు ప్రత్యేకంగా నూతన దుస్తు వులతో అలంకరించి గ్రామాల్లో ని ఆలయాల చుట్టూ ప్రదక్షణ లు చేసిన తర్వాత ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన తోర ణాల వద్ద వేద పండి తుల మంత్రోచ్చారణల మధ్య ప్ర త్యేక పూజలు నిర్వహించారు. సం వత్సరం పాటు తమకు చేదోడు వాదోడుగా ఉండే బసవన్నల పండుగ అయిన పొలాల అమావాస్యను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వివిధ రకాల వంటకాలను తయారు చేసి బస్వన్నలకు తినిపించారు. గ్రామా ల్లో ఎక్కడ చూసినా పొలాల అమ వాస్య సందడి కనిపించింది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఉత్సాహంగా పొలాల పండుగలో పాల్గొన్నారు.ద

## అన్నదానం కు భక్తురాలు రూ.1,50,232 విరాళం



**పాలకుర్తి,సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక):**

శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో నిర్వహించనున్న అన్నదాన పథకానికి భక్తురాలు రూ.1,50,232 విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న గురువారం ఒక ప్రకటన తెలిపారు. పాలకుర్తి మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కల్వల సోమిరెడ్డి-మంజు దంపతుల కుమార్తె ఎన్ఆర్ఐ కల్వల సాహితీ రెడ్డి ఆలయంలో త్వరలో నిర్వహించనున్న అన్నదాన పథకానికి విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాములు. రమేష్ పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## మండల ఎస్.జి.ఎఫ్. క్రీడల ఎంపిక పోటీలు ప్రారంభం







తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 10

కరీంనగర్: మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్.) క్రీడల ఎంపిక పోటీలు గురువారం అంబేద్కర్ స్టేడియం, కరీంనగర్ మైదానంలో ప్రారంభమయ్యాయి. అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలికల వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో క్రీడల ఎంపిక పోటీలను మండల ఎస్.జి.ఎఫ్. చైర్మన్ మరియు మండల విద్యాధికారి అల్లంకి వాసవి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అల్లంకి వాసవి మాట్లాడుతూ, మండల స్థాయి క్రీడల ఎంపిక పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని, క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని తెలిపారు. ఎస్.జి.ఎఫ్. మండల కార్యదర్శి ఎం. రమేష్ మాట్లాడుతూ, మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 16వ తేదీ నుంచి కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే, ఈ నెల 11వ తేదీన బాలురకు అండర్-14, అండర్-17 విభాగాల్లో వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో క్రీడల్లో మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రోజు జరిగిన బాలికల ఎంపిక పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు డాక్టర్ తాటి శ్రీనివాస్, కనకం సౌజన్య, కట్ట సంతోష్, రాజు, డానియల్, అశోక్,గౌతమ్ రెడ్డి ,అస్లాం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం



ముధోల్:10సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దామని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల గంగాధర్ అన్నారు. గురువారం బాసర మండలంలోని ఓని గ్రామంలో వీర యోధురాలు చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యంగా పోరాడిన వీరనారి అని, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

ముధోల్:10సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. మండల కేంద్రంలోని మహాలక్ష్మి గల్లీకి చెందిన బాయమొల్ల సాయిలు ద్విచక్ర వాహనం పై తరోడ నుండి ముధోల్ కు వస్తుండగా నయాబాది వద్ద అతివేగంతో డివైడర్ ఢీకొన్నాడు. దీంతో కుడి చేయి గాయాలు కాగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందజేయడంతో భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం కోసం మహాదర్నా







-"మిల్లర్ల భద్రత -- రైతుల భవిష్యత్తు
-కార్మికుల ఉపాధి"
-మిల్లింగ్ చార్జీలను పెంచాలి
-2014 నుంచి పెండింగ్‌లో ఉన్న సివిల్ సప్లయిస్‌కు సంబంధించిన మిల్లింగ్, ట్రాన్స్‌పోర్ట్, డ్రైయేజ్, కస్టోడియన్ చార్జీలను వెంటనే చెల్లించాలి
-డిఫాల్ట్ మిల్లర్ల బకాయిలను నాలుగు విడతల్లో చెల్లించే అవకాశం కల్పించాలి
-'రా' రైస్‌మిల్లర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు వుట్కూరి వీరేశం
-రైస్ మిల్లర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి జిల్లా అధ్యక్షుడు తోడుపునూరి చంద్రపాల్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 10 సెప్టెంబర్

రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా ధర్నాకు పిలుపునిచ్చారు.

"రైస్ మిల్లర్ల భద్రత -- రైతుల భవిష్యత్తు -- కార్మికుల ఉపాధి" అనే నినాదంతో ప్రభుత్వంపై తమ డిమాండ్లను పరిష్కరించాలని మిల్లర్లు కోరుతున్నారు. ప్రధాన డిమాండ్లు ఇవే...

**మొదటిది:**
విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ ఆకస్మిక తనిఖీలను వెంటనే నిలిపివేసి, రైస్ మిల్లర్లతో ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్.

**రెండవది:**
CMR అగ్రిమెంట్‌ను ఇరుపక్షాలకు ఆమోదయోగ్యంగా రూపొందించాలని కోరుతున్నారు.

**మూడవది:**
ధాన్యం నాణ్యత, సీజన్‌ను బట్టి టెస్ట్ మిల్లింగ్ ద్వారా Out Turn Ratio -- OTR నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నారు.

**నాలుగవది:**
మిల్లింగ్ చార్జీలను భారీగా పెంచాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న చార్జీలకు బదులుగా రా రైస్‌కు క్వింటాల్‌కు రూ.150, బాయిల్డ్ రైస్‌కు రూ.200 చెల్లించాలని విజ్ఞప్తి.

**ఐదవది:**
పాత గన్నీ బ్యాగ్ ధరను రూ.11గా నిర్ణయించాలని డిమాండ్.

**ఆరవది:**
2014 నుంచి పెండింగ్‌లో ఉన్న సివిల్ సప్లయిస్‌కు సంబంధించిన మిల్లింగ్, ట్రాన్స్‌పోర్ట్, డ్రైయేజ్, కస్టోడియన్ చార్జీలను వెంటనే చెల్లించాలని కోరుతున్నారు.

**ఏడవది:**
25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీని మాఫీ చేయాలని డిమాండ్.

**ఎనిమిదవది:**
డిఫాల్ట్ అయినా ఉద్దేశపూర్వకంగా తప్పు చేయని మిల్లర్లకు లెక్కలు పూర్తిగా తేల్చి, బకాయిలను నాలుగు విడతల్లో చెల్లించే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

**తొమ్మిదవది:**
రైస్ మిల్లులను వ్యవసాయ అనుబంధ పరిశ్రమలుగా గుర్తించి 250 HP వరకు LT కేటగిరీలో విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్.

**పదవది:**
FAQ ప్రమాణాలకు అనుగుణమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని, నాణ్యతలో తేడా ఉంటే దానికి అనుగుణంగా బియ్యం రేషియో నిర్ణయించాలని కోరుతున్నారు. సమస్యపై మిల్లర్ల డిమాండ్ Sortex ద్వారా వస్తున్న రిజెక్షన్ బియ్యాన్ని ప్రభుత్వం తీసుకుని ఇథనాల్, ఇతర పరిశ్రమలకు వినియోగించాలని, ఆ బియ్యం మొత్తాన్ని మిల్లర్ల ఖాతాలో పరిగణించాలని కోరుతున్నారు. మిల్లర్ల ప్రకారం Sortex, నూకలు తదితర కారణాలతో గణనీయంగా బియ్యం తరుగుదల ఏర్పడుతోందని చెబుతున్నారు. విద్యుత్ వినియోగంపై డిమాండ్ గతంలో 75 HPతో నడిచిన మిల్లులు ప్రస్తుతం ఆధునిక Sortex, ఇతర యంత్రాల కారణంగా 200 HP వరకు విద్యుత్ వినియోగిస్తున్నాయని మిల్లర్లు చెబుతున్నారు. అందువల్ల 250 HP వరకు LT కేటగిరీలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. OTRపై కీలక డిమాండ్ ప్రస్తుతం జిల్లాలో ఉన్న సుమారు 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేసేందుకు, ముందుగా టెస్ట్ మిల్లింగ్ నిర్వహించి Out Turn Ratio నిర్ణయించాలని మిల్లర్లు కోరుతున్నారు. వారి ప్రతిపాదన ప్రకారం 67 శాతం Raw Rice -- 68 శాతం దీశీఅశ్రీవం Rice OTRను పరిగణించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మూడు నెలల గడువు ఇవ్వాలని విజ్ఞప్తి మిల్లర్ల వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిగా మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి బియ్యం అప్పగించేందుకు మూడు నెలల సమయం ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే అవసరమైన చోట కొత్త పంట ద్వారా Shortagవను భర్తీ చేసుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మిల్లింగ్ నిలిపివేత ప్రకటన తనిఖీలు, బకాయిలు, OTR, మిల్లింగ్ చార్జీలు తదితర సమస్యలు పరిష్కారం కాకపోవడంతో 2026 సెప్టెంబర్ 8 నుంచి నిరవధికంగా మిల్లింగ్ నిలిపివేస్తున్నట్లు రైస్ మిల్లర్ల సంఘం ప్రకటించింది. చివరి డిమాండ్ రబీ 2024-25, 2025-26 ధాన్యాన్ని దీశీఅశ్రీవం Riceగా, ఖరీఫ్ 2025-26 ధాన్యాన్ని Raw Riceగా మాత్రమే స్వీకరించాలని మిల్లర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మిల్లర్ల సమస్యలను పరిష్కరించి, రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అందించేలా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. "మిల్లర్ల భద్రత -- రైతుల భవిష్యత్తు -- కార్మికుల ఉపాధి" అంటూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామని మిల్లర్లు స్పష్టం చేశారు. ఈ మహాదర్నా లో వివిద ఏరియా మండలాల రైస్ మిల్లర్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, శివ, రాజేంద్రప్రసాద్, రమేష్ చందర్, నగేష్, బోనాల లక్ష్మయ్య, రవీందర్, గౌరీశంకర్, సంతోష్ రెడ్డి, అశోక్, దిమ్మయ్యగారి వేణు, ,బూర్ల పురుషోత్తం, పాపిశెట్టిసంతోష్,బచ్చు జగదీశ్వర్,మిల్లర్ల సీనియర్ నాయకులు,మిల్లర్లు మిల్లింగ్ సిబ్బంధి తధితరులు పాల్గొన్నారు.

# సాయి లక్ష్మీ లేఅవుట్ పార్కు స్థలాన్ని కాపాడాలి

-నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలి: పార్కు జేఏసీ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్10:





సాయి లక్ష్మీ లేఅవుట్‌లోని పార్కు స్థలాన్ని పరిరక్షించి, అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని పార్కు జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రగతినగర్‌లోని సాయి లక్ష్మీ లేఅవుట్‌లో సర్వే నంబర్లు 181, 183, 186లో సుమారు 1,800 నుంచి 2,000 చదరపు గజాల మేర ఉన్న పార్కు స్థలాన్ని అధికారులు వెంటనే సర్వే చేసి, రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. పార్కు స్థలంలో గత వారం రోజులుగా రెండు జేసీబీలతో మట్టి తవ్వకాలు, నిర్మాణ పనులు జరుగుతున్నాయని నాయకులు తెలిపారు. వెంటనే పనులను నిలిపివేసి రెవెన్యూ అధికారులతో స్థలాన్ని సర్వే చేయించాలని కోరారు. గతంలో ప్రజల వినియోగం కోసం కేటాయించిన ఈ స్థలానికి ప్రగతినగర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మించినట్లు పేర్కొన్నారు. 2021లో పార్కు స్థలంపై తాము చేసిన ఫిర్యాదుల నేపథ్యంలో అప్పటి ఐఏఎస్ అధికారి గోపీ పార్కు స్థలాన్ని పరిరక్షించడంతో పాటు నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని హెచ్ఎండీఏకు లేఖ రాసినట్లు నాయకులు తెలిపారు. అయినప్పటికీ ప్రస్తుతం మళ్లీ నిర్మాణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. కాలనీవాసులతో కలిసి పార్కు స్థలాన్ని పరిశీలించి డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. హైడ్రా, బాచుపల్లి తహసీల్దార్ కార్యాలయాల్లోనూ ఫిర్యాదులు సమర్పించినట్లు వెల్లడించారు. పార్కు స్థలాన్ని పరిరక్షించి రాజీవ్‌గాంధీనగర్, సాయి లక్ష్మీ లేఅవుట్‌తో పాటు పరిసర కాలనీల ప్రజల అవసరాలకు వినియోగించాలని నాయకులు డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి నిర్మాణ పనులను నిలిపివేయకపోతే పరిసర కాలనీల ప్రజలతో కలిసి పార్కు స్థలం వద్ద భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, బిక్షపతి, రవి నాయక్, ఎల్ల స్వామి, గోపాల్ నాయక్, హనుమయ్య, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# కన్నాపూర్ లో స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 శంకరపట్నం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శంకరపట్నం మండల పరిధిలోని కన్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ నూనె రమ-శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఈ డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నూనె రమ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు వేగంగా, పారదర్శకంగా అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. డిజిటల్ సాంకేతికత ద్వారా బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సరుకులు అందుతాయని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు త్వరితగతిన అందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ జిపిఓ శ్రీనివాస్,రేషన్ డీలర్లు, గ్రామ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేదల హక్కుల కోసం. పోరాడిన ధీర మహిళ

-తెలంగాణ ప్రజల ఉద్యమ గలమైన విరానారి
-భూస్వామ్య వ్యతిరేక పోరాట యోధురాలు
-పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగాపోరాట స్ఫూర్తిని చాటిన వీరవనిత
-సబ్బండ వర్గాల ఆత్మగౌరవం, మహిళా చైతన్యానికి ఆమె ప్రతీక
-పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన ధీర వనిత చాకలి ఐలమ్మ

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక )





తెలంగాణ పోరాటం అనగానే మొదట గుర్తొచ్చే పేరు. చాకలి ఐలమ్మ. దొరల అహంకారాన్ని, పెత్తనాన్ని సహించలేక తిరగబడ్డ వీరనారిగా చరిత్రకెక్కారు నిజాం నిరంకుశ పాల నకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత చా కలి ఐలమ్మ అని, ఆమె జీవితం అందరికి స్ఫూ ర్తి దాయకమని అన్నారు.వంగి దండాలు పెట్టే రోజుల్లో సివంగిలా గర్జించింది. ఆమె కొంగు నడుముకు చుడితే దొరతనం తోకముడిచింది. ఆమె కొడవలి చేతబడితే పీడితజనం కదలిలా తరలివచ్చారు. ఆడదని అలుసుగా చూసిన కంట్లో నలుసు అయింది. ఆమె తెగింపుతోనే వెట్టిచాకిరీ ముగింపునకు వచ్చింది. దొరను ఢీకొన్న ధీర. నడీడులో గడీలను గడగడలాడించింది.ఎత్తిపట్టిన చేతిలో ఎర్రజెండా అయింది. ఆమె ఎవరో కాదు వీరనారి చాకలి ఐలమ్మ. ఆశయమే ఆశగా శ్వాసించింది. సాహసంతోనే సహవాసం చేసింది. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగి పోరులో మమేకమైంది. భూమిలేకపోతే జిందగీ లేదని రక్తతర్పణం చేసిన బందగి దారిలో నడిచింది. పోరుదారిలో అయినవాళ్లను పోగొట్టుకొని అందరికీ అయినదానిలా నిలిచింది. సంగంల చేరితే సంగతి చెప్తానన్న దొరకు ఏ గతీ లేకుండా చేసింది. 'బాంచెన్ నీ కాల్మొక్తా' అన్న జనం చేత బందూకు చేతబట్టించింది. వెట్టిచాకిరీ చేసేవారు అలగా జనం కాదు, సహస్రవృత్తులు చేసే సకలజనం అని చాటి చెప్పింది.1895లో సద్దుల బతుకమ్మ నాడు బట్టలు తికే చాకలి దంపతులు ఓరుగంటి మల్లమ్మ, సాయిలు నాలుగో సంతానంగా జన్మించింది ఐలమ్మ. తల్లిదండ్రులది ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం. తన 11 ఏట పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో లగ్గమైంది. ఆమెకు ఐదుగురు కొడుకులు, ఒక కూతురు. దొర ఇంట ఊడిగం, ఊరిజనం బట్టల ఉతుకుడు. ఇదే వారి జీవనాధారం. దీంతో కుటుంబం గడవడం గగనమయ్యేది. ఎదిగి వచ్చిన కొడుకులతో ఎవసాయం చేయాలనుకుంది. పాలకుర్తికి పక్కనే ఉన్న మల్లంపల్లి దొర కుటుంబానికి చెందిన ఉత్తంరాజు జయప్రదాదేవి వద్ద 40 ఎకరాల భూమిని మఖ్త(కౌలు)కు తీసుకుంది. అదే విస్నూరు దేశముఖ్ రాపాక రామచంద్రారెడ్డికి కంటగింపు అయింది. తనకు వ్యవసాయమే ముఖ్యమని, దొర గడీలో వెట్టిచేయను పో అని గట్టిగా చెప్పింది. అప్పుడే వెట్టిగొట్టాలు చేయవద్దని పిలుపునిచ్చిన ఆంధ్రమహా సభ(సంగం)లో 1944లో చేరింది. కష్టజీవులను చేరదీసి కట్టుబాట్లను సవాల్ చేసింది. ఆడది ముందుబడి తన ఆధిపత్యాన్ని వెనుకబడేసిందని రామచంద్రారెడ్డి రగిలిపోయాడు. దీంతో ఐలమ్మపై దొర కక్ష పెంచుకున్నాడు. కౌలుకు తీసుకున్న భూమిలో కాపుకొచ్చిన పంటను కాజేయాలని పన్నాగం పన్నాడు. గూండాలను పురమాయించారు. ఐలమ్మ సంగపోళ్ల అండతో గూండాలను తరిమికొట్టి తన పంటను ఒడుపుగా ఇంటికి చేర్చింది. 'అప్పుడు ఐలమ్మ అడ్డం తిరిగి కొంగునడుముకు చుట్టి కొడవలి చేతబట్టి సివంగి వోలె గర్జించిన తీరు నా కళ్లలో ఇప్పటికీ కదలాడుతోంది' అని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీంరెడ్డి నర్సింహారెడ్డి తన ఆత్మకథ 'భూమిక'లో రాసుకున్నాడు. ఐలమ్మ పోరాటక్రమంలో ఓ కొడుకును పోగొట్టుకుంది. మరో ఇద్దరు కొడుకులు, భర్త జైలు పాలయ్యారు. నల్లగొండలోని జైలులో వారిని కలిసేందుకు ఐలమ్మ ఒంటరిగా 100 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి వచ్చేది.

**బాంచెన్ నీ కాల్మొక్తా' అన్న జనం చేత బందూకు చేతబట్టించింది.**

వెట్టిచాకిరీ చేసేవారు అలాగా జనం కాదు, సహస్ర వృత్తులు చేసే సకల జనం అని చాటి చెప్పింది. ఐలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన రాంచంద్రరెడ్డి దేశ్‌ముఖ్, పోలీస్ పటేల్‌ను పిలిపించుకొని, ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని అక్రమంగా తన పేరున రాయించుకున్నాడు. భూమి తనదని, పండించిన ధాన్యం తనదేనని పంటను కోసుకు రమ్మని వంద మందిని దేశ్‌ముఖ్ పంపాడు. ఆంధ్రమహాసభ కార్యకర్తలు వరిని కోసి, వరికట్టం కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీం రెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, చకిలం యాదగిరిలు సైతం ధాన్యపు బస్తాలను భుజాలపై మోశారు. ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. మరిన్ని కనుగొనండి డిక్షనరీలు శోధించండి తెలంగాణ వార్తలు భాషా కోర్సులు నేర్చుకోండి 'క్వాంటమ్'దే భవిత ఎల్లమ్మ చేతిలో రెండు సార్లు పరాజయం పాలైన రామచంద్రారెడ్డి దేశముఖ్ ఐలమ్మ ఇంట్లో ఉన్న ధనాన్ని, ధాన్యాన్ని దోచుకొని, ఇల్లు కూడా తగుల బెట్టించారు. ఐలమ్మ కూతురు సోమ నరసమ్మపై అత్యాచారం కూడా చేశారు. 'ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏ విధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. ఐలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. ఐలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేల మంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. మరిన్ని కనుగొనండి రాష్ట్ర వార్తలు వార్తల సేకరణ ఎడిటోరియల్ కాలమ్స్ 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది. ఆమె తెగువ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి బలం పెంచింది, కమ్యూనిస్టు పార్టీని బతికించింది ఎంతో మంది పేదలకు మేలు చేసింది. ఐలమ్మ త్యాగం వల్ల, పోరాటం వల్ల ఎన్నో ఫలితాలు సాధించింది. కానీ ఫలితాలు ఆమెకు దక్కలేదు. స్వాతంత్ర్య సమరయోధుల పింఛను రాలేదు. పోరాట యోధురాలిగా గుర్తింపు రాలేదు. తాను కౌలుకు చేసిన భూమి కూడా తనకు దక్కలేదు. ఆమె ముసలితనంలో కూడా బతుకు పోరాటమే చేసింది. గొప్ప పోరాట యోధురాలు అనామకురాలు గానే బతుకు వెళ్లదీసింది. చివరి రోజుల్లో తిండి లేక తిప్పలు పడింది. కుటుంబ సభ్యులు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. ఆమెను ప్రభుత్వాలు పట్టించుకోలేదు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ పేరు చాకలి ఐలమ్మది. ఇక నైనా ప్రభుత్వం ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశంలో చేర్చి జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. కేంద్ర ప్రభుత్వం ఆమె కు భారతరత్న ప్రకటించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి కుమార్ మాట్లాడుతూ,**

చాకలి ఐలమ్మ చరిత్రను గౌరవించడం అంటే పూలమాలలు వేయడం కాదు -- ఆమె పోరాడిన ఆత్మగౌరవం, సామాజిక న్యాయాన్ని ఆచరణలో పెట్టడం.రజకుల హక్కులు, సంక్షేమం, ఆత్మగౌరవం కోసం ప్రభుత్వాలు ఇప్పటికైనా బాధ్యతగా చర్యలు తీసుకోవాలి.ఐలమ్మ ఆశయాలను నిర్లక్ష్యం చేస్తే రజక సమాజం ఊరుకోదు న్యాయం జరిగే వరకు చేస్తాం తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ వర్ధంతి ఈరోజు అధికారులు నామ మాత్రమే చేశారు అదే ఉన్నత వర్గాల కైతే బ్రహ్మాండంగా చేస్తున్నారు బీసీ మహిళ కాబట్టేచిన్న చూపు చూస్తున్నారని ఇప్పటికైనా ఈ ప్రభుత్వ యంత్రాంగం ఈనెల 26న జయంతి వరకైనా అన్ని వర్గాలకు అన్ని సంఘాలకు ఎమ్మార్వో ఎంపీడీవో వ్యవస్థను పటిష్టం చేసి గ్రామస్థాయిలో వెళ్లే లాగా చూడాలని కోరుకుంటునామని గత ప్రభుత్వాలుయాదమరచిన ఈ ప్రభుత్వం ఐనా రజక జాతి గాని రజక వ్యవస్థ గాని మాకు ఉన్నఏకైక రజక మహిళ ఆమెకు ఉన్నది వర్ధంతి జయంతి ని అన్ని మండలం లో ఉన్నత స్థాయి అధికారులు కూడా జయంతి వేడుకలు నిర్వహించాలన్నారు

## ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 41 వర్ధంతి



పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తిలక్ నగర్ తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ, విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి, ఘన నివాళులర్పించారు అనంతరం రజక సంఘం నాయకులు, మాట్లాడుతూ, తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ, నిజాం నిరంకుశం పాలనలో, భూమికోసం భుక్తి కోసం, విముక్తి కోసం, దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి పై పోరాటం చేసిన, గొప్ప నాయకురాలు, చాకలి ఐలమ్మ, ఆమె స్ఫూర్తి, మహిళలు నూతన చైతన్యం, వచ్చినది. హైదరాబాద్ నగరంలోని, ట్యాంక్ బండ్ పైన, తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని, మరియు రజకులను ఎస్సీ జాతుల చేర్చాలని, రజక సంఘం నాయకులు, రాష్ట్ర ప్రభుత్వానికి, విజ్ఞప్తి చేయుచున్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు, బొడ్డుపల్లి రామ్మూర్తి, కుల సంఘం పెద్దమనిషి, బొడ్డుపల్లి శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు, దొడ్డుపల్లి జగదీష్, 12వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు. భూత గడ్డ సంపత్, సామాజిక కార్యకర్త, మంద భాస్కర్, బొడ్డుపల్లి అశోక్, కృష్ణ, రాచమల్ల సతీష్, పవనూరి లక్ష్మయ్య, గుడికందుల శ్రీనివాస్, ఎలా పోతారం మొగిలి, నరసయ్య, బొడ్డుపల్లి మొండయ్య, మహేష్, శ్రీనివాస్, మధునయ్య, గండు రంగయ్య, బొడ్డుపల్లి మోహన్, ముత్తునూరి మల్లికార్జున్, శ్యాంసుందర్, పవన్, ముక్కెర రాజేశం, బొడ్డుపల్లి సంతు, తదితరులు పాల్గొన్నారు.



## సీఐని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మండల నాయకులు



ఆత్మకూర్: సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ జి. బాబులాల్‌ను మండల నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ బాబులాల్‌కు శుభాకాంక్షలు తెలిపి, మండలంలో నెలకొన్న పలు అంశాలపై చర్చించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తదితర అంశాలను నాయకులు సీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ బాబులాల్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కక్కెర్ల రాజు, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్, ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, పీఏసీఎస్ డైరెక్టర్ రేవూరి జైపాల్ రెడ్డి, అలువాల రవి, రాయరాకుల శంకర్, కాడబోయిన రవి తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి వినతి



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 శంకరపట్నం

22ఏ జాబితా ఏర్పాటులో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గురువారం బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆద్వర్యంలో మండల తహసీల్దారు కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22ఏ నిషేధిత భూముల జాబితాలో తప్పిదాలు జరిగినట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంగీకరించిన నేపథ్యంలో, జిల్లాలో 22ఏ నిషేధిత భూముల జాబితాను రూపొందించడంలో జరిగిన తప్పిదాలు, అక్రమ చేర్పులు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను బహిర్గతం చేయాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, 22ఏ జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, అదే విధంగా రెవెన్యూ శాఖ తప్పిదాలకు సంబంధిత శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండు కొమురయ్య, వంకాయగుడెం సర్పంచ్ వెన్నెం మల్లేశ్, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, నరేష్, కనకం కుమార్, రాజు,పెసరి వీరార్జున్, శ్రీనివాస్, వెంకటేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తఫానగర్ లో ఉపాధి హామీ పనుల కోసం గ్రామసభ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించారు ముందస్తు సంవత్సరం ప్రణాళిక పనుల గుర్తించారు మల్లన్నగుట్ట బట్టల చెరువు మల్లెగుట్ట చింతగుట్ట లకు సంబంధించిన ఎస్టిఓ సంబంధించిన పనులకు గ్రామంలో ప్రవేట్ బోర్లు గొర్రె బర్రెల షెడ్డులు కట్టుకోవడానికి పంట పొలాలకు వెళ్లడానికి మట్టి రోడ్డు పోయడం దాదాపు గ్రామంలోని మొత్తం కలిపి సుమారు 90 లక్షల పనులు చేయడానికి తీర్మానం చేశారు ఈకార్యక్రమంలో సర్పంచ్ బండ సుకన్య ఉప సర్పంచ్ దేవేందర్ పంచాయతీ కార్యదర్శి కుమార్ వార్డు సభ్యులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఈరబోయిన రమేష్ శేరిపెల్లి సరస్వతి బండ దేవయ్య మాజీ వార్డు సభ్యులు బండ రమేష్ తో పాటు టెక్నికల్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు మహిళలు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో ఎడ్ల పొలాల అమావాస్య



పోతంగల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10.

పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో ఎడ్ల పొలాల అమావాస్య పండగను పురస్కరించుకుని రైతులు శోభాయాత్ర, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఏడాదంతా తమతో పాటు పొలాల్లో కష్టపడే ఎడ్ల పట్ల కృతజ్ఞతగా ఈ పండగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు తమ ఆవులు, ఎడ్లను అందంగా అలంకరించడంతో పాటు "కొల్యగల"ను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. అంతేకాకుండా నేటి ఆధునిక వ్యవసాయానికి చిహ్నమైన ట్రాక్టర్లను కూడా రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలు, తోరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. రైతులందరూ తమ పాడిపశువులు, ట్రాక్టర్లతో గ్రామంలోని స్థానిక శ్రీ హనుమాన్ మందిరం వద్దకు చేరుకుని, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పశువులకు, వ్యవసాయ పనిముట్లకు పూజారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పంటలు బాగా పండాలని, గ్రామం పాడిపంటలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థించారు. ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్ రాంరెడ్డి, ఉప్ప సర్పంచ్ దశరథ్, గ్రామ పెద్దలు వోలె లింగప్ప, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, రామగౌడ్, జీపీ సాయిలు, గోపి, తో పాటు రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండగ ఉత్సాహాన్ని పంచుకున్నారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం




గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ యువజన నాయకులు పాత్రికేయల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా మండల యువజన నాయకులు రత్నాకర్, కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీకి మద్దతుగా నిలిచిన బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం నాయకులను యూత్ విభాగం నాయకులను అక్రమ అరెస్టు చేయడం మండల బిఆర్ఎస్ విద్యార్థి విభాగం యూత్ విభాగం నాయకుల తరపున ఖండిస్తున్నాం ముఖ్యమంత్రి రెండు లక్షల ఉద్యోగాలు నోటిఫికేషన్ లు ఇవ్వకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కాలయాపన చేస్తు నిరుద్యోగులకు చేసింది ఏమీ లేదు ఎన్నికలకు ముందు సెంట్రల్ లైబ్రరీ కి వెళ్లి నిరుద్యోగులతో ఓట్లు వేయించుకున్న ముఖ్యమంత్రి, సరూర్ సభలో ప్రియాంకగాంధీ తో మాట్లాడించి నిరుద్యోగులను మోసం చేసింది ముందుగా నిరుద్యోగులకు ఇచ్చిన మాటకు కట్టుబడి నోటిఫికేషన్లు విడుదల చేసి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అక్రమంగా అరెస్ట్ చేసిన విద్యార్థి, యూత్ నాయకులను విడుదల చెయ్యాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో మండల యూత్ నాయకులు ఎడబోయిన రత్నాకర్, చిట్టెంపల్లి బిక్షపతి ఇరిగి సందీప్ ఎగదండి అర్జున్ గుండెల్లి కళ్యాణ్ ఎగదండి రవి ఎండి అజ్మత్ గొౖరె కిషోర్ దోసల శంకర్ ఎండి ముస్తఫా పాల్గొన్నారు.

## వి బి జి రామ్ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష

-గ్రామపంచాయతీ, అంగన్వాడి బిల్డింగ్స్ , స్కూల్ కాంపౌండ్ వాల్స్ పెండింగ్ పనులు పూర్తి చేయాలి
-పూర్తయిన వాటిని ప్రజా ప్రతినిధుల సమన్వయంతో వెంటనే ప్రారంభించాలి.
--జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 10

వి బి జి రామ్ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..వి బి జి రామ్ (వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ ) కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నూతనంగా జిల్లాలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాలు 82, అంగన్వాడీ భవనాలు 55 , గోడౌన్ లు 8 ల పెండింగ్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ పి ఆర్ నర్సింలు, డి ఆర్ డి వో శ్రీనివాస్ రావు, సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సి డి పి ఓ లు,అధికారులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధ గుర్తింపు కల్పించాలి

-ప్రభుత్వానికి విజ్ఞప్తి.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 10.





శేరిలింగంపల్లి గ్రామీణ, పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం చట్టబద్ధ గుర్తింపు కల్పించాలని టీఆర్పీఎస్ ఆర్ఎంపీ పీఎంపీ సీపీ ఈపీ సంఘం ప్రతినిధులు కోరారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో బుధవారం నిర్వహించిన అత్యవసర సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి, జీహెచ్ఎంసీ అధ్యక్షులు ఎండీ జఫ్ఫార్, మహిళా అధ్యక్షురాలు సునీత, కార్యదర్శి జయశ్రీ, బుచ్చిబాబు, డా.నందిని, డా ఖాన్ సాబ్,డా. చారీ, డా. శివరాజ్, డా అనిల్, డా. రాజు, డా. శ్రీనివాస్, డా పుందరికం, డా. అఖిల్ సాబ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ, జీవో 1273, జీ. ఓ.,428 జీ ఓ , 429 జీ.ఓ ప్రకారం ప్రభుత్వానికి రుసుము చెల్లించి శిక్షణ పొందిన వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. "ఇటీవల ఫేక్ డాక్టర్లపై చర్యలు తీసుకుంటామని పోలీసులు, వైద్యాధికారులు ప్రకటించడంతో పలువురు ఆర్ఎంపీ, పీఎంపీలలో ఆందోళన నెలకొందని, వారికి మనోధైర్యం కల్పించేందుకే ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2008 యాక్ట్ ప్రకారం తెలంగాణ కూ చెందిన 18 వేయిల మంది ఆర్ఎంపీ, పీ ఎం పీ పట్టణ మరియు గ్రామీణ వైద్యులు గా ప్రధమ చికిత్స చేసే సేవకులుగా గుర్తింపు ఆనాడు వచ్చింది. దాని ప్రకారం పారామెడికల్ పై సుమారుగా 40 వేయిల మంది ఆర్ఎంపీ,పీఎంపీ పట్టణ గ్రామీణ వైద్యులు గవర్నమెంట్ కూ 200 రూ, కట్టి వెయ్యి గంటలు సంవత్సరం పాటు శిక్షణ పొందినారు! ఇంకా కొందరు వెయిటింగ్ లిస్టులో ఉన్నారు! ప్రభుత్వము తక్షణమే ట్రైనింగ్ అయిన వారికి పరీక్ష పెట్టి సర్టిఫికేటు గుర్తింపు కార్డులు అందించాలని, మిగిలిన వారికి ట్రైనింగ్ ఇచ్చి పరీక్ష పెట్టి సర్టిఫికెట్ జారీ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఐదు సంఘాలు ఏకతాటిపై కొచ్చి ఫెడరేషన్ గా ఏర్పాటయి,గ్రామీణ వైద్యుల పైన చేసే దాడులు, తనిఖీలు, కేసులు, అపి,పేరు మోసిన ఎం బీ బీ ఎస్ , పోలి క్లినిక్లు, హాస్పిటల్స్, దవాఖానాలను, అడిషనల్ క్వాలిఫికేషన్ పెట్టుకొని నడుపుతున్న వారిపైన ఇప్పటికీ ఒక కేసు కూడా బుక్కు కాలేదు, వారిపై ఎన్ఎంసి ఆడ ప్రకారం తనిఖీలు చేసుకోవచ్చు, కానీ పేదలకూ అతి తక్కువ ధరలతోటి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్న ప్రజాసేవకులను కాదు అని డా ఎస్ వి ఆర్ అన్నారు. పట్టణ గ్రామీణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేసి, హింసించవద్దని, పోలీస్ కేసులతోటి ఇబ్బందులు పెట్టొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వైద్య వ్యవస్థ అప్పుడప్పుడు వచ్చింది కాదు తరతరాల నుంచి అనుభవ వైద్యులచే, ఎంతో గొప్పగా ఆనాటి నలభై ఏళ్ల నుంచి వస్తున్న వ్యవస్థ, మేము కోరేది ఏమనగా వైద్యంపై అవగాహనపరిచి, ఒక పరిధిని గీసి ఆ పరిధిలో వైద్యం చేయమని చెప్తే, చేయడానికి రాష్ట్రంలో ఉన్న అందరు ఆర్ఎంపీలు ముక్తకంఠంతోటి ఏకమై ఆ పరిధిలోనే పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. దయచేసి ప్రభుత్వం వైద్యశాఖ, తక్షణమే దీన్ని పరిగణలోకి తీసుకొని ఈ వృత్తిమీద ఆధారపడి ఉన్న ప్రజా వైద్య సేవకులకూ న్యాయం చేయాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ద్వారా గుర్తింపు కల్పించినట్లే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా తమ సమస్యను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టణ గ్రామీణ వైద్యులను పల్స్ పోలియో, ఎయిడ్స్ అవగాహన, కుటుంబ నియంత్రణ, బోదకాలు వ్యాధులపై, మరి ఇతర ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకాలలో ప్రజా ఆరోగ్యమే సేవగా భావించే పేద వైద్య సేవకులు గా ఉపయోగించుకొని, మాకు జీవనోపాధి, ప్రభుత్వానికి మంచి పేరు, ప్రజలకు సేవాభావంతో పనిచేసే విధంగా ఉపయోగించుకు ంటే మరింత మంచిగుంటుంది అని సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. రాబోయే మరికొన్ని రోజుల్లో యాక్షన్ కమిటీ ఒకటి ఏర్పాటు చేసుకొని, పేదలకు, రోగులకు, బస్తీ దావకానాలు, పట్నం దావకానాలు, పల్లె దావకానాలు, పీ హెచ్ సీ సెంటర్లు, సబ్ సెంటర్స్ ఏ విధంగా అక్కడ డాక్టర్స్ సిబ్బంది పని విధానాన్ని ఎలా పని చేస్తుందో, ప్రజలకు సహాయపడుతుందో ఒక నివేదిక కూడా తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడానికి యాక్షన్ కమిటీ సంఘ సేవకులుగా పనిచేస్తామని కొందరు ముందుకు వచ్చారని ఆయన అన్నారు.

# సాక్షాత్తు సీఎం సొంత ఊరిలోనే ఈ దుస్థితా?

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని... కేసీఆర్ హయాంలో లభించిన 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ స్థానంలో మళ్లీ పాతకాలపు కరెంటు కోతలు పునరావృతమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామైన నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లికి చెందిన రైతులు తమ కష్టాలను వెళ్లబోసుకుంటున్న వీడియోను సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పంచుకుంటూ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి వచ్చిన అసలైన మార్పు ఇదేనా?" అని కేటీఆర్ తన పోస్టులో ప్రశ్నించారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి పాలమూరు జిల్లాలో, ఆయన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలోనే రైతులు విద్యుత్ కోతలతో విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా వోల్టేజ్, సమయానికి కరెంటు రాకపోవడంతో పొలాలకు నీళ్లు పారక పంటలు ఎండిపోతున్నాయని, విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు.

# ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది



తెలంగాణలో పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ) రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా రిజర్వాయర్లపై 'ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల' ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. నీటిపారుదల, విద్యుత్ శాఖలు సంయుక్తంగా నాగార్జునసాగర్, శ్రీశైలం సహా రాష్ట్రంలోని పలు ప్రధాన రిజర్వాయర్లను దీనికోసం సమగ్రంగా పరిశీలిస్తున్నాయని చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అధిక వ్యయం కావడం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు/సుంకాల వల్ల ఒక్క మెగావాట్ ప్రాజెక్టుపై దాదాపు రూ. 1.30 కోట్ల మేర అదనపు భారం పడుతోందని, ఈ నిబంధనలను కేంద్రం సడలిస్తే రాష్ట్రానికి సోలార్ విభాగంలో పెట్టుబడులు భారీగా వెల్లువెత్తుతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయం పెరగడంతో విద్యుత్ డిమాండ్ ఏకంగా 19,000 మెగావాట్లకు చేరిందని తెలిపారు. పేదలు, రైతుల విద్యుత్ సబ్సిడీల కోసం ప్రభుత్వం ఏటా రూ. 19,000 కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని వివరించారు.

# ఏకంగా సెక్రటేరియట్‌లోనే లంచం.. ఏసీబీ చేతికి చిక్కిన ఉద్యోగి



తెలంగాణ సచివాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) సెక్షన్‌లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇచ్చేందుకు బాధితుడి నుంచి రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఎంఆర్ఎఫ్ చెక్కు కోసం లంచం అడగడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. గురువారం సచివాలయ ప్రాంగణంలో నిఘా ఏర్పాటు చేశారు. సచివాలయంలోని దేవాలయం వద్ద బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతడి నుంచి రూ.లక్ష లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత సీఎంఆర్ఎఫ్ సెక్షన్‌లోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేయడం వెనుక మరికొందరి పాత్ర ఉందా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో రెగ్యులర్ అధికారుల ప్రమేయం ఉందా? అన్నదీ ఏసీబీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

-బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయం

-కామారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి

కామారెడ్డి ,సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లాబీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడీఓసీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా ఐలమ్మ చూపిన ధైర్యం, పట్టుదల, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనం తరం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని చాటిచెప్పేలా కళాజాత బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ రవితేజ, టీఎన్జీవో అధ్యక్షుడు నారాల వెంకట్ రెడ్డి, డీబీసీడీఓ నర్సయ్య, ఏబీసీడీఓ చక్రధర్, బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, సాప శివరాములు, రజక సంఘం నాయకులు రాజయ్య, శ్రీకాంత్, మహేష్, బీసీ నాయకులు బతిని నఫా భూషణ్, ఎల్లయ్య, ఎంబీసీ నాయకులు నాగరాజు, శ్రీనివాస్, విజయ్ కుమార్, అశ్వక్, శాంతయ్య, స్వామి, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా హక్కుల కోసం పోరాడాలి

-భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరీ విముక్తి కోసం ఐలమ్మ వీరోచిత పోరాటం

-తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఐలమ్మ స్ఫూర్తిదాయకం

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 10



దమ్మపేట: తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ 41వ వర్ధంతిని సీపీఎం దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన కార్యక్రమానికి మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డా లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. సామాన్య వృత్తిదారుల కుటుంబంలో జన్మించిన ఐలమ్మ అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యంతో జమీందారులు, జాగీర్దారులకు ఎదురు నిలిచి తన భూమి, పంటపై హక్కు కోసం వీరోచితంగా పోరాడారని తెలిపారు. "నా భూమి.. నా హక్కు" అంటూ ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిందని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాటానికి ఆనాటి ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టులు అండగా నిలిచారని తెలిపారు. జమీందారులు, జాగీర్దారుల దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఐలమ్మ భూమిని, అందులో పండిన పంటను తిరిగి ఆమె ఇంటికి చేర్చారని వివరించారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం విస్తృతమైందని, సుమారు మూడు వేల గ్రామాల్లో పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని తెలిపారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారని గుర్తుచేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేకమైన, గొప్ప చారిత్రక నేపథ్యం ఉందని వక్తలు పేర్కొంటూ ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యంద్రాతి అప్పారావు, మోరంపూడి కేశవరావు, కొలికిపోగు శ్రీనివాసరావు, సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, మోరంపూడి రామ్మోహన్‌రావు, నారపోగు అనిల్, ఎస్కే జాన్‌పాషా, యంద్రాతి సత్యనారాయణ, పెనుబల్లి సూర్యం, బసవా శ్రీనివాసరావు, కోమటి వెంకటేశ్వరరావు, మోటేపల్లి ధర్మయ్య, కే.గోపిరాజు, చీకటి వెంకట లక్ష్మీనారాయణ, టి.రమేష్, సీతారాములు, కారం వెంకటేశ్వరరావు, కూరం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో ఘనంగా ప్రధానమంత్రి విశ్వకర్మ అవుట్‌రీచ్ క్యాంపెయిన్

కామారెడ్డి, సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా ఐడీఓసీ కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం ప్రధానమంత్రి విశ్వకర్మ అవుట్‌రీచ్ క్యాంపెయిన్ ఘనంగా నిర్వహించారు. చేతివృత్తిదారు లకు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా అందుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించ డంతో పాటు, వారికి రుణ సౌకర్యాలను అందుబా టులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి 150 మందికి పైగా చేతివృత్తిదారులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద అందుతున్న ఆర్థిక సహాయం, రుణ సౌకర్యాలు, నైపుణ్య శిక్షణ, పరికరాల కొనుగోలుకు సహాయం, మార్కెటింగ్ తదితర ప్రయోజనాలపై చేతివృత్తిదా రులకు అధికారులు అవగాహన కల్పించారు. క్యాంపులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ , తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (ం+దీ), కెనరా బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు. అర్హులైన చేతివృత్తిదారుల నుంచి ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద రుణ దరఖాస్తులను స్వీకరించి, రుణ ప్రక్రియకు సంబంధించి అవసరమైన సూచనలు, మార్గదర్శ కాలను అందించారు. ఈ కార్యక్రమానికి ఎల్‌డీఎం జె. చంద్రశేఖర్, ఏడీ గుల్షం కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం (DIC) జనరల్ మేనేజర్ తులసీదాస్ తదితర అధికారులు హాజరయ్యారు. అలాగే వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు పాల్గొని చేతివృత్తిదారులతో మాట్లాడి, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సౌకర్యాలపై వివరించారు. ఎంఎస్ఎంఈ శాఖ, హైదరాబాద్ అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొని చేతివృత్తిదారులకు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలు, ప్రయోజనాలు మరియు దరఖాస్తు ప్రక్రియపై అవసరమైన మార్గదర్శకత్వం అందించారు. ఈ అవుట్‌రీచ్ క్యాంపెయిన్‌కు చేతివృత్తిదారుల నుంచి అపూర్వ స్పందన లభించింది. 150 మందికి పైగా చేతివృత్తిదారులు పాల్గొనడంతో పాటు, వివిధ బ్యాంకుల ద్వారా రుణ దరఖాస్తులను స్వీకరించడం ద్వారా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. చేతివృత్తిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో చేరవేయడంలో ఎంఎస్ఎంఈ శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా యంత్రాంగం మరియు వివిధ బ్యాంకుల సమన్వయ కృషి కీలకంగా నిలిచింది. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా జిల్లాలోని చేతివృత్తిదారులకు మరింత ప్రయోజనం చేకూరేలా ఇటువంటి అవుట్‌రీచ్ కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు.

# మట్టి వినాయకులను వాడదాం పర్యావరణాన్ని కాపాడుదాం

-డాక్టర్ భీష్మచారి

సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక )




మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదామని సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఓదెల గ్రామంలో సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మ చారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బీచ్మచారి మాట్లాడుతూ

మట్టి వినాయకులను సాధ్యమైన తక్కువ ఎత్తులో వాడాలని.. పర్యావరణహితంగా నవరాత్రులు జరిపిన ఉత్సవ కమిటీ సభ్యులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్కరించడం జరుగుతుందని అన్నారు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ శరీర దానాలతో పాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా చేస్తూ సమాజ హితాన్ని కోరుతున్నది మీ అందరికి తెలిసిన విషయమే.. అందులో భాగంగా ఈ సెప్టెంబర్ 14 నాడు ప్రారంభం కానున్న వినా యక చవితి పండుగకు ఓదెల మండలంలో ..ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకుల బదులు మట్టి వినాయ కులను సాధ్యమైనంత ఎత్తు తగ్గించి వాడడం, ప్లాస్టిక్ గ్లాసులు ,బాటిల్స్ బదులు స్టీలు గ్లాసులు వాడడం, ప్లాస్టిక్ కోటెడ్ విస్తార్ల బదులు అరటి,మోదుగు ఆకు విస్తార్లు, స్టీలు ప్లేట్లు వాడడం,డీజే సౌండ్స్, బాణాస ంచా నివారిస్తూ, తక్కువ ధ్వనితో భజనలు చేయడం, భక్తులు పూజా సామగ్రి తెచ్చుటకు ప్లాస్టిక్ సింగిల్ యూజ్డ్ కవర్లు వాడకుండా, స్టీలు, వెదురు బుట్టలు వాడుతూ మండపాలు పర్యావరణ హితంగా, పరిశు భ్రత పాటిస్తూ ఉన్న మండపాల నిర్వాహకులకు సదాశయ ఫౌండేషన్ ద్వారా అతిథులచే సత్కరించడం జరుగుతుంది.కావున ఓదెల మండలం భక్తులు, మం డపాల నిర్వాహకులు ప్రతి సంవత్సరం సదాశయ ఫౌండేషన్ కు సహకరిస్తున్న విధంగా, ఈ వినాయక చవితి పండగ కూడా పర్యావరణ హితంగా జరిపి, ఓదెల మండలం ఇతర మండలాలకు ఆదర్శంగా నిలుచుటకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సదాసేవలో. డాక్టర్ మేర్గు.భీష్మాచారి, జాతీయ కార్యదర్శి ..మరియు ఓదెల మండలం కార్యవర్గం.. సదాశయ ఫౌండేషన్.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని పలేరు..శ్రీకాంత్ గౌడ్



ఓదెల సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని బి ఆర్ ఎస్ నాయకులను తెల్లవారుజామున అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు మడక గ్రామానికి చెందిన ఉద్యమకారుడు,బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ను ఉదయం 5 గంటలకు అక్రమ అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు. ఈరోజు నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో 2 లక్షల ఉద్యోగాలు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో టిఆర్ఎస్వి,యూత్ ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపడంతో అక్రమంగా ఉదయం అరెస్టు చేసారు. ఈ సందర్భంగా మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఏదైతే ఎలక్షన్ల టైంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పడం జరిగింది. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు అదేవిధంగా విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తానని ఇవ్వకపోవడం,నిరుపేద విద్యార్థులకు ఫీజు రీయాంబర్స్మెంట్ 12వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు జోంగోని వెంకటేష్ గౌడ్,గడ్డం అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నివారణపై అవగాహన ర్యాలీ



మంగపేట, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ అఖిల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక ఆరోగ్య అధికారులు, పర్యవేక్షకులు, సహాయక నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.కుంగుబాటు, ఆందోళన, ఇతర మానసిక సమస్యలతో బాధపడుతున్న కిశోరులు, పెద్దల్లో ఆత్మహత్య ఆలోచనలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. మానసిక సమస్యలను ఒంటరిగా ఎదుర్కోకుండా అవసరమైన సమయంలో నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు.అలాగే టెలి-మానస్ ఉచిత ఫోన్ సేవ 14416 గురించి ప్రజలకు తెలియజేశారు. మానసిక సమస్యలు లేదా ఆత్మహత్య ఆలోచనలు ఉన్నవారు 14416కు ఫోన్ చేసి నిపుణుల నుంచి మానసిక సహాయం, అవసరమైన మద్దతు పొందవచ్చని వివరించారు.

## దళితుల పట్ల కేసీఆర్‌ది అంటరానితనమా



మంగపేట, సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక):

దళితుల పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అంటరానితనమా? అని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. గురువారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితుల పట్ల బీఆర్ఎస్ నాయకులు వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. దళితులు డప్పులతో శాంతియుతంగా నిర్వహించిన నిరసన తెలిపిన ప్రాంతాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు.దళితుల పట్ల వివక్షను ప్రదర్శించే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలకు సమాన గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయహో పైడి: దమ్మపేట రాజకీయాల్లో ప్రజా సేవకు నిలువెత్తు రూపం!

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 10



దమ్మపేట మండల రాజకీయాల్లో 1980వ దశకం నుంచి నేటి వరకు చెక్కుచెదరని ప్రజాదరణతో, రాజకీయ జెండాలకు అతీతంగా ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న నాయకత్వం మన ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. పదవులు మారినా, కాలాలు మారినా ప్రజాసేవే పరమావధిగా సాగుతున్న వీరి ప్రస్థానం యువతకు, భావి తరాలకు ఆదర్శప్రాయం. 1980వ దశకంలో ప్రముఖ నాయకులు తుమ్మలతో కలిసి రాజకీయ అరంగేట్రం చేసిన నాటి నుండి నేటి వరకు, క్షేత్రస్థాయి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మమేకమయ్యారు. "ఆపద" అని ఎవరైనా తలుపు తడితే, "నేనున్నాను" అంటూ అభయహస్తం అందిస్తూ ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తున్నారు. రాజకీయాన్ని కేవలం అధికార పదవిగా చూడకుండా, సమాజ శ్రేయస్సుకు సాధనంగా మార్చుకోవడంలో వీరు ఎల్లప్పుడూ ముందుంటారు.

**ముఖ్య విశేషాలు:**

మండల అభివృద్ధికి నిరంతర కృషి: గిరిజన ప్రాంతమైన దమ్మపేట మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ, ఏ పార్టీ అధికారంలో ఉన్నా నియోజకవర్గ, మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారు. పక్షపాతం లేని ప్రజాదరణ: వర్గాలు, జెండాలు చూడకుండా సహాయం అర్థించి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆదరించడమే వీరి ప్రత్యేక శైలి. త్యాగనిరతితో కూడిన సేవ: 1980 నుంచి మొదలైన ఈ నిరంతర ప్రస్థానంలో స్వంత కుటుంబాన్ని కూడా పక్కన పెట్టి, జడ్పీటీసీగా గిరిజనులతో మమేకమై అలుపెరుగని సేవలు అందించారు. దశాబ్దాల క్రితం ప్రారంభమైన ఈ నిరంతర ప్రజాసేవ నేటికీ అదే ఉత్సాహంతో, చెక్కుచెదరని ప్రజాదరణతో ముందంజ వేస్తోంది.మండల ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న ఈ నాయకత్వం దమ్మపేట రాజకీయ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

**-అదనపు కలెక్టర్ నగేష్**
**-ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలు**



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 10 సెప్టెంబర్

గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చెరగని ముద్ర వేసిన గొప్ప మహిళా యోధురాలని అన్నారు. సామాజిక అన్యాయం, జమీందారీ వ్యవస్థ, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె ధైర్యంగా పోరాడి అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. 1895లో జన్మించిన చాకలి ఐలమ్మ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేశారని తెలిపారు. విస్నూర్ దేశ్‌ముఖ్ దోపిడీకి వ్యతిరేకంగా ఆమె చేసిన సాహసోపేతమైన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం, రైతాంగ ఉద్యమాల్లో ఆమె పోషించిన పాత్ర మహిళల ధైర్యసాహసాలకు నిదర్శనమని కొనియాడారు. సమాజంలో అసమానతలను తొలగించేందుకు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు నాయకులు బక్కవారి శివ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగంపేటలో అక్షరాస్యత డిజిటల్ సేవలపై అవగాహన

**-కెడీసీసీ బ్యాంక్ గంభీరావుపేట వారి ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10






రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో అక్షరాస్యత డిజిటల్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఇందులో కేడీసీసీ బ్యాంక్ ఇచ్చే రుణాల కోసం పీఎంఎస్బివై పీఎంజెజెబివై ఇన్సూరెన్స్ డిపాజిట్ తోపాటు సైబర్ నేరాల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి కేడిసిసిబి బ్రాంచ్ మేనేజర్ సురభి ప్రవీణ్ రావు పిఎసిఎస్ సీఈవో రాజిరెడ్డి తో పాటు బ్యాంక్ సిబ్బంది సొసైటీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్**

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 10




సెప్టెంబర్ 17న నిర్వహించే ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వేదిక, ప్రొటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన తాగునీటి సౌకర్యంతోపాటు ఇతర మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ గౌరవ వందనం, బందోబస్తు విషయంలో పటిష్ట ఏర్పాట్లు. చేయాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఆర్డీఓ రమాదేవి, డిఎఫ్ఓ జోజి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఉపాధి శిక్షణ అవగాహన సదస్సు

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక)



?నిర్మల్ జిల్లా నిరుద్యోగ యువతకు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ బంపర్ గుడ్ న్యూస్ చెప్పింది. కాల్వ గ్రామ పంచాయతీలో సర్పంచ్ బ్యాగరి రోజా ఆధ్వర్యంలో ఉచిత ఉపాధి శిక్షణపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విడిసి (విడిసి) ఛైర్మన్ మంద సాయందర్ సీనియర్ నాయకులు బ్యాగరి సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**45 రోజుల్లో ఉపాధి -- లైఫ్ సెట్!**

ఈ సందర్భంగా ప్రథమ్ ఫౌండేషన్ సెంటర్ హెడ్ తారక్ గారు మాట్లాడుతూ.. "మేము గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత కోసం రెండు ప్రత్యేక కోర్సులలో 45 రోజుల పాటు స్పెషల్ ట్రైనింగ్ ఇస్తున్నాము. ఈ శిక్షణ పూర్తిగా ఉచితం" అని తెలిపారు. తారక్ గారు మరింత వివరిస్తూ,ట్రైనింగ్‌తో పాటు అభ్యర్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు మేమే ఉచితంగా అందిస్తాము" అని భరోసా ఇచ్చారు. ఉచితంగా అందించే సదుపాయాలు ?ఉచిత శిక్షణ ఉచిత భోజనం ?ఉచిత వసతి (హాస్టల్ ఫెసిలిటీ) యూనిఫాం మరియు షూస్ ?ల్యాప్‌టాప్ బ్యాగ్ సెంట్రల్ గవర్నమెంట్ సర్టిఫికేషన్ శిక్షణ పూర్తయ్యాక ఉద్యోగ అవకాశం "యువత ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన పని లేదు. 45 రోజులు మా దగ్గర శిక్షణ పూర్తి చేసుకుంటే మీ జీవితం ఖచ్చితంగా మారిపోతుంది" అని తారక్ గారు స్పష్టం చేశారు.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి:**

సీనియర్ నాయకులు బ్యాగరి సుధాకర్ మాట్లాడుతూ.మన గ్రామ యువతకు ఇది చాలా మంచి అవకాశం. ఇలాంటి అవకాశాలు మళ్లీ రావు, కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ 45 రోజుల ఉచిత శిక్షణలో చేరి ఉద్యోగం సాధించి స్థిరపడాలి" అని పిలుపునిచ్చారు. సర్పంచ్ బ్యాగరి రోజా మరియు విడిసి ఛైర్మన్ మంద సాయందర్ మాట్లాడుతూ ప్రథమ్ ఫౌండేషన్ అందిస్తున్న ఈ ఉచిత శిక్షణ ద్వారా గ్రామాల్లోని యువతకు మంచి భవిష్యత్తు లభిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమ్ ఫౌండేషన్ ప్రతినిధులు కళ్యాణ్, సాయికిరణ్ మరియు కమ్యూనిటీ మొబిలైజర్లు అశోక్, పసుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**-ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం**

కామారెడ్డి,సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఆత్మహత్యల నివారణ దినోత్సవ ముఖ్య ఉద్దేశం "చేంజింగ్ ది నరేటివ్ ఆన్ సూసైడ్" అని తెలిపారు. సమాజంలో ఆత్మహత్యలపై ఉన్న అపోహలను వీడి, మానసిక సమస్యలపై బాహాటంగా మాట్లాడే వాతావరణాన్ని ప్రతి ఒక్కరూ పెంపొందించాలని పిలుపునిచ్చారు.

**సదస్సులోని ముఖ్య విషయాలు:**

ఆత్మహత్యల నివారణకు కొత్త దృక్పథం మౌనాన్ని వీడదాం - సంభాషణను ప్రారంభిద్దాంఅనే నినాదంతో ఆత్మహత్యల పట్ల సమాజంలో ఉన్న ప్రతికూల ఆలోచన ధోరణిని మార్చాల్సిన అవసరం ఉంది. ముందస్తు హెచ్చరిక గుర్తింపు తీవ్ర నిరాశ, ఒంటరితనం, ప్రవర్తనలో అకస్మాత్తుగా వచ్చే మార్పులు, శారీరక వ్యాకులత వంటి ప్రాథమిక సూచికలను ముందుగానే గుర్తించి తగిన సహాయం అందించడం ద్వారా ఒక విలువైన ప్రాణాన్ని కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు. ఒత్తిడి నిర్వహణ మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగా, ధ్యానం, క్రీడలు మరియు సానుకూల దృక్పథం ఎంతో సహాయపడతాయని విద్యార్థులకు సూచించారు. చదువు మరియు భవిష్యత్తుపై ఉన్న భయాలను అధిగమించేందుకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు.

**సమయానికి సహాయం పొందడం:**

మానసిక సమస్యలతో బాధపడుతున్నప్పుడు నామోషి పడకుండా తక్షణమే నిపుణులైన కౌన్సెలర్లు, మానసిక వైద్యులు లేదా మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్లను సంప్రదించి సకాలంలో సలహాలు పొందడం అత్యంత ముఖ్యమని వివరించారు మరియు టోల్ ఫ్రీ నంబర్ 14416 ద్వారా తగిన కౌన్సిలింగ్ , సలహాలు , సూచనలు , సేవలు పొందవచ్చు అని తెలిపినారు విద్యార్థులు వైఫల్యాలకు కుంగిపోకుండా, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్.సి.డి. ప్రోగ్రాం అధికారి డా.వెంకట స్వామి , డి.పి.సి.సిద్ది రామేశ్వర్ రావు మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో అనుమతి లేని పాఠశాలను మూసివేయాలి

**-తెలంగాణ విద్యార్థి పరిషత్ డిమాండ్**

కామారెడ్డి, సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ బాన్సువాడలో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలో 8,9,10, తరగతులకు ఎటువంటి అనుమతులు లేవు అయినా కానీ ఇప్పటికీ శ్రీ చైతన్య పాఠశాలలో ఏదేచ్చాగా తరగతులు నడిపిస్తున్నారు దీనిపైన ఎంఈఓ గారు చోరువా తీసుకొని ఆ తదితలపై శ్రీ చైతన్య యాజమాన్యానికి నోటీసులు ఇచ్చి ఆ తర్వాతల్లో చదువుతున్న విద్యార్థులని పది రోజుల కిందట ఎంఈఓ గారు ఎటువంటి అనుమతులు లేవు అని చెప్పి విద్యార్థిని విద్యార్థులను బయటకు పంపించిన శ్రీ చైతన్య యాజమాన్యం ఎంఈఓఅని చూడకుండా మళ్లీ 8,9,10 తరగతుల్లో యధావిధిగా మళ్లీ తరగతులు నడిపిస్తున్నారు అదికారు లు చెప్పిన నిర్లక్ష్యం చేస్తున్నటువంటి బాన్సువాడ శ్రీ చైతన్య యాజమాన్యాన్ని వెంటనే డి ఈ ఓ కారూ స్పందించి అనుమతులు లేనటువంటి శ్రీ చైతన్య యాజమాన్యాన్ని వెంటనే సీజ్ చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరుగుతోంది లేని యెడల డి ఈ ఓ కార్యాలయాన్ని ముట్టడించే వరకు ఉంచుకోమని డిమాండ్ చేయడం జరుగుతోంది దీనిపైన వెంటనే డి ఈ ఓ స్పందించాలి ఈ కార్యక్రమంలో కార్యకర్తలు విజయ్ అజయ్ సాయి నితిన్ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**-దోమకొండమాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్**

కామారెడ్డి ,సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భముగా కామారెడ్డి జిల్లా దోమకొండ రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. రజక సంఘం అధ్యక్షులు చెన్నగారి నరసింహులు గారి నేతృత్వంలో ఐలమ్మ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని, భూమి, భుక్తి, వెట్టిచాకిరీ ముక్తి కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల పెద్దలు చంద్రయ్య, ఎల్లయ్య, బిక్షపతి, నరసయ్య, పోచయ్య, బసవయ్య, కమలేష్, సంతోష్, రమేష్, రాంబాబు, రామస్వామి, భూమయ్య, నరేష్, సిద్ధరాములు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన మహిళ శిరీష కుటుంబానికి న్యాయం చేయాలి: జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబరు 10

హైదరాబాద్ ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పరిచారికగా పనిచేస్తూ దారుణ హత్యకు గురైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం, చౌటిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన మహిళ ఊకె శిరీష పెద్ద రోజు కార్యక్రమంలో జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, శిరీష హత్యకు కారణమైన నిందితుడిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఐదు ఎకరాల వ్యవసాయ భూమి, అలాగే కోటి రూపాయల



పరిహారం అందించాలని జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక జాతీయ అధ్యక్షుడు కుర్సం నిరీక్షణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి మడివి ఎలీషా, తెలంగాణ రాష్ట్ర సహ కార్యదర్శి కాక రమేష్ జాషువా, అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షుడు కొమరం యేసురత్నం, ములకలపల్లి మండల అధ్యక్షుడు మడివి మోషే, దమ్మపేట కమిటీ సభ్యులు కోర్స జాన్ బాబు, జోసెఫ్,



ఆదివాసీ నాయకులు సోయం సత్యనారాయణ, ఆరెం ప్రశాంత్, న్యాయవాది ఊకె రవి, రవీంద్రబాబు, మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు లలిత, తాటి చిన్న వెంకటేశ్వర్లు, పద్దమ్ నగేష్, పూసం సూర్యచంద్రారావులతో పాటు కుటుంబ సభ్యులు, ఇతర ఆదివాసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండలానికి ప్రత్యేక ఎరువుల కేటాయింపు చేయాలి

**– జిల్లా వ్యవసాయ అధికారికి రైతుల వినతి**

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 10 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మండలానికి ప్రత్యేకంగా ఎరువుల కేటాయింపు చేయాలని కోరుతూ మండల రైతులు జిల్లా వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారికి అందజేసిన వినతిపత్రంలో రైతులు పేర్కొన్న ప్రకారం, ప్రస్తుతం వ్యవసాయ సీజన్ లో పంటలకు కీలక సమయంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఫెర్టిలైజర్ సేల్ యాప్ , ఫ్రేమ్ వర్క్ ద్వారా ఎరువుల



పంపిణీ జరుగుతుండగా, ఇల్లంతకుంట మండలానికి కేటాయించిన యూరియా బస్తాలు ఇతర మండలాల రైతులకు కూడా విక్రయిస్తున్నారని, దీంతో స్థానిక రైతులకు నిల్వలు త్వరగా అయిపోతున్నాయని వాపోయారు. ఇల్లంతకుంట మండలంలో సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని మండలానికి అవసరమైన మేరకు ప్రత్యేక కేటాయింపు సెపరేట్ అలాట్మెంట్ చేయాలని, ఇతర మండలాల రైతులకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని, యాప్ లో మండలాల వారీగా పర్యవేక్షణ ఉండేలా చూడాలని కోరారు. ఈ విజ్ఞప్తికి జిల్లా వ్యవసాయ అధికారి సానుకూలంగా స్పందించారని, 2, 3 రోజుల్లో యాప్ లో ఇల్లంతకుంట మండల్ వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిమ్మనగొట్టు శ్రీనివాస్, మేకల మల్లేశం, మిట్టపల్లి మధుసూదన్ రెడ్డి, సామ సంతు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనిరైస్ మిల్లులపై ఫిజికల్ వెరిఫికేషన్ పేరుతో జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలి

**-రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి మోహన్ రెడ్డి డిమాండ్**

కామారెడ్డి, సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోరైస్ మిల్లులపై ఫిజికల్ వెరిఫికేషన్ పేరుతో జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని ఆల్ ఇండియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. సీఎంఆర్ బియ్యం అప్పగించేందుకు డిసెంబర్ 31 వరకు గడువు ఇవ్వాలని కోరారు. కామారెడ్డి కలెక్టరేట్ వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మహాధర్నాలో ఆయన పాల్గొన్నారు. 1960 నుంచి రైస్ మిల్లు పరిశ్రమ ఉందని, 2014కు ముందు ప్రభుత్వానికి కావాల్సిన బియ్యాన్ని మిల్లుల్లోనే



కొనుగోలు చేసేవారని గుర్తు చేశారు. పుణ్యానికి ధాన్యం ఇస్తే పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారని కొందరు మాట్లాడటం సరికాదన్నారు. ధాన్యం పేరుతో ఇష్టారాజ్యంగా దాడులు చేస్తూ వెరిఫికేషన్ పేరుతో మిల్లర్లను జైలులో పెడితే సహించేది లేదని హెచ్చరించారు. 2020 నుంచి కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వం మిల్లులలో 74 హెచ్పీ ఉన్న బిల్లులను 350 నుంచి 400 హెచ్పీ వరకు బిల్లులు పెరిగేలా మిషన్లు, కంప్రెషర్లు వేయించి ఆర్థిక భారం పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 75 లక్షల మెట్రిక్ టన్నులు, కామారెడ్డి జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు సీఎంఆర్ చెల్లించాల్సి ఉందని, ఫిజికల్ వెరిఫికేషన్ పేరిట ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. 2014 నుంచి 2024 వరకు 9.70 కోట్ల ధాన్యం మిల్లర్లకు అప్పగిస్తే 9.60 కోట్ల బియ్యం అప్పగించామని, కేవలం 2 శాతం బకాయి కోసం 98 శాతం మందిని వేధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. క్వింటాలుకు 67 కిలోల బియ్యం రాదని చెప్పినా వినడం లేదని, 67 కిలోల అంశంపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని, 67 కిలోలు వస్తుందని నిరూపిస్తే రైస్ మిల్లర్లందరం తప్పయిందని ఒప్పుకుంటామని సవాల్ చేశారు.

# నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి ,సెప్టెంబర్ 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పోలీస్ స్టేషన్లకు వచ్చేబాధితుల ఫిర్యాదుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి సత్వర న్యాయం అందించా లని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పోలీస్ సిబ్బందికి సూచించారు. నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి -- ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు సత్వర న్యాయం అందించాలి బీట్ సిస్టమ్, పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేసి విజిబుల్ పోలీసింగ్ పెంచాలి రోల్‌కాల్‌లో సిబ్బందికి విధుల నిర్వహణపై దిశానిర్దేశం సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి గణేష్ నవరాత్రుల సందర్భంగా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కామారెడ్డిజిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌ను గురువారం



ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని సిబ్బందితో స్వయంగా మాట్లాడి వారి విధుల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ నిర్వహించే రోల్‌కాల్‌లో సిబ్బందికి ఎలాంటి అంశాలపై సూచనలు ఇస్తున్నారు, విధుల్లో నైపుణ్యం పెంపొందించుకునేందుకు అవసరమైన అంశాలపై చర్చిస్తున్నారా అనే విషయాలను ఎస్పీ గారు సిబ్బందిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతిరోజూ టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులు తెలియజేస్తున్న సూచనలు, ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బంది వరకు సక్రమంగా చేరుతున్నాయా అని ఆరా తీశారు. రోల్‌కాల్ ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహిస్తూ, సిబ్బందికి విధి నిర్వహణకు సంబంధించిన తాజా సూచనలు, నేరాల నియంత్రణకు అవసరమైన అంశాలపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, పనితీరు, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరిపిస్తామన్నారు.

# చౌదర్పల్లి హనుమాన్ మందిరంలో పారాయణ పోటీ విజేతలకు బహుమతులు

తెలంగాణ పత్రిక బొంరాస్ పేట్ సెప్టెంబర్ 10

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని చౌదర్పల్లి హనుమాన్ మందిరంలో నెల రోజులుగా నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పారాయణ పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిరోజూ హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. నెల రోజుల పాటు కొనసాగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల్లో భక్తి భావంతో పాటు ఆధ్యాత్మికతపై ఆసక్తిని పెంపొందించేలా నిర్వాహకులు కార్యక్రమాన్ని నిర్వహించారు. పారాయణ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు చౌదర్పల్లి హనుమాన్ మందిరంలో బహుమతులు అందజేశారు. పోటీలో మొదటి బహుమతిని కొడగంటి వెంకటేష్, రెండో బహుమతిని కె. మధుసూదన్, మూడో బహుమతిని కె. శ్రీనాథ్ అందుకున్నారు. విజేతలకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. నెల రోజుల పాటు క్రమం తప్పకుండా పారాయణంలో పాల్గొన్న చిన్నారులను అభినందిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చిన్నారుల్లో మంచి ఆలోచనలు, భక్తి భావం, క్రమశిక్షణ పెంపొందించేందుకు



దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

**-నోటీసులు పొందిన ఓటర్లు సరైన ధ్రువపత్రాలు సమర్పించాలి: ఆర్డీఓ డీఎస్ వెంకన్న**

ఆత్మకూర్: సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక):



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆర్డీఓ డీఎస్ వెంకన్న తెలిపారు. నోటీసులు పొందిన ప్రతి ఓటరు తప్పనిసరిగా స్పందించి, తమకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలను అధికారులకు సమర్పించాలని సూచించారు. గురువారం ఆత్మకూర్ మండలంలోని కామారం గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను తహసీల్దార్ ఎన్. జగన్మోహన్ రెడ్డితో కలిసి ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాల పరిశీలన, నోటీసులు జారీ చేసిన వారికి సంబంధించిన ప్రక్రియపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా స్పందించి, అధికారులు కోరిన ధ్రువపత్రాలను సమర్పించాలని ఆర్డీఓ కోరారు. అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓటర్లందరూ అధికారులకు సహకరించి ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా పూర్తిచేయడానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట లక్ష్మీ కుమారస్వామి, ఉప సర్పంచ్ ఎలగొండ రాజు, రేవూరి జలంధర్ రెడ్డి, తక్కెళ్ళ రాజు, మార్క రజనీకార్, ఆర్ఐ హారిక, సూపర్‌వైజర్ సంపూర్ణ చారి, జీపీఓ సతీష్, జూనియర్ అసిస్టెంట్ రాజు, పంచాయతీ కార్యదర్శి లావణ్య, బీఎల్ఓ రామచంద్రం, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ క్యాంపస్ అభివృద్ధికి కృషి చేస్తాం

**-మహమ్మద్ ఘాజీ, తే.యూ పాలక మండలి సభ్యులు**

కామారెడ్డి ,సెప్టెంబర్ 10 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ అభివృద్ధి కోసం పాలకమండలి ద్వారా కృషి చేస్తామని పాలక మండలి సభ్యులు మహమ్మద్ ఘాజీ అన్నారు. గురువారం ఆయన సౌత్ క్యాంపస్ లోని అన్ని విభాగాలను,లైబ్రరీని ,హాస్టల్ లను సందర్శించారు. ఆయన వెంట మరో పాలక మండలి సభ్యులు ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌత్ క్యాంపస్ లో మంచి విద్యా వాతావరణం ఉందని,జిల్లా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే ఇక్కడ ఉన్న కోర్సు ల వివరాలను, విద్యార్థుల హాజరు వివరాలు,విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రిన్సిపల్ ద్వారా తెలుసుకున్నారు. ఇంకా కావలసిన సౌకర్యాలను, కొత్త కోర్సుల అవసరాన్ని తెలపాలని సంబంధిత ప్రపోజల్స్ తయారు చెయ్యాలని ప్రిన్సిపల్ ను కోరారు. అధ్యాపకులతో సమావేశమై చర్చించారు. అధ్యాపకులు తన దృష్టికి తెచ్చిన అంశాలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయను ప్రిన్సిపల్, అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. సుధాకర్ గౌడ్, హాస్టల్ వార్డెన్ లు డా. యాలాద్రి, డా. సునీత, ఖజూతీశీ డా. సరిత పిట్ల, అధ్యాపకులు డా.ప్రతిజ్ఞ,డా. మోహన్ బాబు, డా. అంజయ్య బందేల, డా. లలిత , డా. హరిత లక్కరాజు, డా. నారాయణ, డా. నర్సయ్య, డా. రమాదేవి, దిలీప్, డా. శ్రీమాత, శ్రీకాంత్ గౌడ్,విజయ్, డా. పోతన్న, డా. అఫ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకో వాలి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. ముక్తిదా**

కామారెడ్డి, సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ఈ నెల 12న శనివారం 3వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, ప్రిన్సిపల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. ముక్తిదా తెలిపారు. రాష్ట్రంలోని అన్ని న్యాయస్థాన సముదాయాల్లో లోక్ అదాలత్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లాలో మొత్తం ఆరు లోక్ అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కామారెడ్డి ప్రధాన కేంద్రంలో నాలుగు, ఎల్లారెడ్డిలో ఒకటి, బిచ్కుందలో ఒక బెంచ్‌ను ఏర్పాటు చేశారు. పెండింగ్‌లో ఉన్న రాజీకి అనుకూలమైన క్రిమినల్, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకు రికవరీ, మోటారు వాహన ప్రమాద పరిహారం, కుటుంబ, వైవాహిక, కార్మిక, విద్యుత్, నీటి బిల్లులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కోర్టులో కేసు దాఖలు చేయకముందు పరిష్కరించగల ప్రీ-లిటిగేషన్ వివాదాలను కూడా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోవడంతో కక్షిదారులకు సమయం, ధనం, శ్రమ ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో వివాదాలు పరిష్కారం కావడంతో భవిష్యత్తులో విభేదాలకు అవకాశం తగ్గుతుందన్నారు. లోక్ అదాలత్‌లో రాజీ కుదిరిన అనంతరం సంబంధిత బెంచ్ అవార్డు జారీ చేస్తుందని, ఆ అవార్డు తుది, ఇరుపక్షాలపై చట్టబద్ధంగా అమలవుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ప్రజలకు సులభంగా, వేగంగా, సఖ్యతతో న్యాయశీ జరిగే విధంగా ఉపయోగపడతాయని వారు సూచించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## అవసరం ఉన్న కుటుంబాలకు దుప్పట్లు పంపిణీకి శ్రీకారం చుట్టిన దోమకొండ ట్రస్ట్



కామారెడ్డి, సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాబోయే శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమకొండ కోట మరియు గ్రామ అభివృద్ధి ట్రస్ట్ ఆధ్వర్యంలో అవసరం ఉన్న కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేసే సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చలికాలంలో అవసరం ఉన్న కుటుంబాలకు కొంత ఉపశమనం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. పంచాయతీ సూచన మేరకు ప్రతి వార్డు సభ్యులు తమ వార్డులో దుప్పట్లు అవసరం ఉన్న కుటుంబాల వివరాలను అందజేయాలని సూచించారు. ప్రతి వార్డుకు సుమారు 120 దుప్పట్లు కేటాయించనున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఐరేని నర్సయ్య, ఉప సర్పంచ్ శ్రీ బొమ్మర్ శ్రీనివాస్ , సొసైటీ చైర్మన్ శ్రీ ఆనంద్ రెడ్డి , మాజీ జడ్పిటిసి తిరుమల్ గౌడ్ , వార్డు సభ్యులు శ్రీ పాలకుర్తి శేఖర్ , శ్రీ లత రాజేందర్ , శ్రీ కాటికే శ్రీనివాస్ ,మధు , కాంగ్రెస్ అధ్యక్షుడు అశోబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు. దోమకొండ కోట, గ్రామ అభివృద్ధి ట్రస్ట్ ప్రతినిధులు బాబ్జి జలాది , గణేష్ యాదవ్ , వినయ్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, అవసరంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం మనందరి బాధ్యత గా ట్రస్ట్ ప్రతినిధులు వివరించారు.

## ముగ్గురు ప్రాణాలను కాపాడిన కామారెడ్డిపోలీసు కానిస్టేబుళ్లు

కామారెడ్డి సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




సమయానుకూలంగా స్పందించి,ఆత్మహత్యకు యత్నించిన ఓ తల్లిని, ఆమె ఇద్దరు చిన్న పిల్లలను కాపాడి తమ మానవత్వాన్ని, వృత్తిధర్మాన్ని చాటుకున్నారు ఇద్దరు పోలీసులు. ఘటన వివరాలు చుక్కాపూర్ గ్రామానికి చెందిన సంధ్యారాణి (30) అనే మహిళ వ్యక్తిగత కారణాలు మరియు మనస్తాపంతో తీవ్ర నిర్ణయం తీసుకుంది. తన పిల్లలైన బాబు (5), పాప (3)లను స్కూల్ నుండి ఇంటికి తీసుకువెళ్లకుండా, నేరుగా రైల్వే ట్రాక్ వద్దకు తీసుకువెళ్లి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. సమాచారం అందుకున్న వెంటనే కానిస్టేబుల్ కళ్యాణ్ (గ్రజ-2918) మరియు రామకృష్ణ (గూ గ్రాజ 3042) అత్యంత చురుగ్గా,సమయస్ఫూర్తితో వ్యవహరించారు.వెంటనే రైల్వే ట్రాక్ వద్దకు చేరుకుని,ఆమెను మరియు పిల్లలను సురక్షితంగా కాపాడి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ధైర్యాన్ని నింపారు.సమయానికి స్పందించి ముగ్గురి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుళ్లు కళ్యాణ్, రామకృష్ణల చాకచక్యాన్ని, ప్రతిభను పట్టణ సీఐ నరహరి అభినందించారు..

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి, సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారము చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి, హక్కులు, ఆత్మగౌరవం కోసం నాటి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. మహిళల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో చాకలి ఐలమ్మ గారి జీవితం నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గడ్డమీది మహేష్,డిసిసి ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్,డిసిసి జనరల్ సెక్రెటరీ జూలూరి సుధాకర్,మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్, తాటి ప్రసాద్, చాట్ల వంశీ, గౌరీ నవీన్, బాలు,బల్ల శ్రీనివాస్, బండారి శ్రీకాంత్, పండు శ్రీకాంత్,ఉన్నారు.

## పెద్దకొడుకుగా నిలిచిన ఎమ్మెల్యే జారె: ఊకే శిరీష కుటుంబానికి భరోసా

-దారుణ హత్యకు గురైన నర్సు ఊకే శిరీష కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.

-శిరీష సోదరుడికి తాత్కాలిక ప్రాతిపదికన ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రం అందజేత.

-ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం, ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు.

-ఊకే శిరీష జ్ఞాపకార్థం గ్రామంలో ఆమె పేరు మీదుగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ.

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 10





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం, చౌటిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి ఊకే శిరీష హైదరాబాద్‌లోని ప్రైమ్ కేర్ ఆస్పత్రిలో పరిచారికగా పనిచేస్తూ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయింది. కన్నబిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ నిరుపేద కుటుంబానికి అశ్వారావుపేట శాసనసభ్యుడు జారె ఆదినారాయణ రాజకీయ నాయకుడిగా కాకుండా ఓ పెద్దకొడుకుగా అండగా నిలిచారు. బాధిత యువతి మరణించినప్పటి నుంచి నేటి వరకు ఆ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న శాసనసభ్యుడు, గురువారం చౌటిగూడెంలో తన స్వయ పర్యవేక్షణలో పెద్ద రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ భవిష్యత్తుకు భరోసా ఇస్తూ శిరీష సోదరుడికి తాత్కాలిక ప్రాతిపదికన ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాన్ని స్వయంగా అందజేశారు. అంతకుముందే ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం, ఇంటి స్థలం మరియు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు. ఆమె ఆశయం చిరస్థాయిగా నిలవాలి: శిరీష మరణం ఆ కుటుంబానికే కాకుండా సమాజానికి తీరని లోటని శాసనసభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు. శిరీష ఈ లోకంలో లేకపోయినా ఆమె జ్ఞాపకాలు, ఆశయాలు ఈ ప్రాంతంలో ఎప్పటికీ నిలిచిపోయేలా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. ఆమెకు ఇష్టమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను శిరీష పేరు మీదుగా చేపడతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, ప్రజానాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

## శుద్ధీకరణ పేరుతో దళితులను అవమానించిన వారిపై కేసులు నమోదు చేయాలి

-రాజగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుల ఫిర్యాదు

నంగునూరు, సెప్టెంబర్ 10(తెలంగాణ పత్రిక)




శుద్ధీకరణ పేరుతో దళితులను అవమానించేలా వ్యవహరించిన బీఆర్ఎస్ నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా దళితులు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా చోటుచేసుకున్న ఘటనపై వారు సిద్దిపేట జిల్లా రాజగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వైపు దళితులు నిరసన కార్యక్రమానికి వెళ్లిన అనంతరం, వారు ప్రయాణించిన రహదారులపై బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడం దళితులను అవమానించే చర్యగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. బాధ్యులను గుర్తించి సమగ్రంగా విచారించాలని పోలీసులను కోరారు. వాస్తవాలు నిర్ధారించిన అనంతరం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తగిన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

**వివక్షకు వ్యతిరేకంగా పోరాటం**

స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా దళితులపై వివక్ష కొనసాగడం బాధాకరమని నాయకులు అన్నారు. దళితులు నడిచిన రహదారులను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం వంటి చర్యలు వారి ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని ఆరోపించారు.దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. వివక్షకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు సిద్ధిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పెట శంకర్ సూచనలతో నంగునూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాగుల కృష్ణ, సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు రాగుల కనకయ్య ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివరాత్రి తిరుపతి, అచ్చిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

-అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 10 (తెలంగాణ పత్రిక ప్రతినిధి )



చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కరీంనగర్లోని ఆ మహనీయురాలు విగ్రహానికి శ్రీనివాసరెడ్డి పూలమాల చేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాల్వ మల్లేశం రజక సంఘం నాయకులు పాల్గొన్నారు దోపిడి నిరంకుశత్వం పోగొట్టడానికి ఎదురొడ్డ నిలిచి పేదలు బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు సామాజిక న్యాయం సమానత్వం ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన తెగువ ఆదర్శనీయమని పేర్కొన్నారు అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం హక్కుల కోసం పోరాడే సంకల్పం సమాజ శ్రేయస్ కోసం నిబద్ధతో పనిచేయాలని సందేశాన్ని చాకలి ఐలమ్మ జీవితం అందిస్తుందని శ్రీనివాసరెడ్డి అన్నారు

## హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి





-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10 మంచిర్యాల జిల్లా ప్రతినిధి :

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ – 2026లో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి మండల తహసిల్దార్ దిలీప్ కుమార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో నోటీసుల జారీ, విచారణ ప్రక్రియలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియ నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ఓటర్లకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిట్టపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలి ంచారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపా యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. ఆసరా పింఛన్ల కోసం వచ్చిన దరఖా స్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి లాగిన్ నుండి ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు కల్పిస్తున్న సౌక ర్యాలు, ఆహారం నాణ్యతను పరిశీలించారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొన సాగుతున్న అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంపై పుకార్లు నమ్మొద్దు- ఏవీ రంగనాథ్ స్పష్టీకరణ

తెలంగాణ పత్రిక , (సెప్టెంబర్ 10) హైదరాబాద్ :

గణేష్ విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. నగరంలోని చెరువుల్లో నిమజ్జనాలపై అనుమతులు లేవంటూ జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన ప్రజలకు సూచించారు.నిమజ్జనాల విషయంలో వాస్తవ పరిస్థితులకు భిన్నంగా కొన్ని వార్తలు, సందేశాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని అధికారులు గుర్తించారు. దీంతో భక్తులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు అధికారిక సమాచారం ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవాలని రంగనాథ్ సూచించినట్లు సమాచారం.గణేష్ ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లో ఇప్పటికే విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. నిమజ్జనాల సందర్భంగా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ హైడ్రా ఆధ్వర్యంలో 51 డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలు, 394 మంది శిక్షణ పొందిన ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుతున్నారు. నగర పరిధిలోని 103 చెరువుల వద్ద ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.అలాగే నిమజ్జన మార్గాల్లో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు రోడ్లు, వంతెనలు, ట్రాఫిక్ తదితర అంశాలపై ముందస్తు చర్యలు చేపడు తున్నారు. గణేష్ ఉత్సవాల సమయ ంలో తప్పుడు సమాచారంతో ప్రజల్లో గందరగోళం ఏర్పడకుండా సోషల్ మీడియాపై కూడా నిఘా పెట్టాలని పోలీసు శాఖ ఆదేశించింది. నిమజ్జనాలకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా అధికారిక ప్రకటనలను మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.



# బాటసింగారంలో కలకలం- పెట్రోల్ బంక్‌లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

తెలంగాణ పత్రిక, (సెప్టెంబర్ 10) హైదరాబాద్ :

హైదరాబాద్ శివారులోని బాటసింగారం ప్రాంతంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. అదుపుతప్పిన బస్సు రోడ్డు పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ వైపు దూసుకెళ్లడంతో అక్కడ ఒక్కసారిగా ఆందోళనకర పరిస్థితి నెలకొంది. ప్రమాద సమయంలో బంక్ పరిసరాల్లో వాహనాలు, సిబ్బంది ఉండటంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. బస్సు బంక్ వైపు దూసుకెళ్లిన తీరుతో పెద్ద ప్రమాదం తప్పిందన్న అభిప్రాయం వ్యక్తమైంది.ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సంబంధిత అధికారులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వివరాలు సేకరిస్తున్నారు.బస్సు అదుపు తప్పడానికి డ్రైవర్ పరిస్థితి, రహదారి పరిస్థితులు లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం.పెట్రోల్ బంక్ ప్రాంతంలో ప్రమాదం జరగడంతో స్థానికుల్లో కొంతసేపు తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ప్రమాదం వల్ల ప్రాణనష్టం లేదా ఇతర నష్టం ఎంత మేరకు జరిగిందనే పూర్తి వివరాలు అధికారికంగా వెలువడాల్సి ఉంది. ఇటీవల హైదరా బాద్ పరిసరాల్లో ఆర్టీసీ బస్సులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు వరుసగా వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో బాటసింగారం ఘటన మరోసారి చర్చనీయాంశంగా మారింది.




# ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యత నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

-హోటళ్లు, బేకరీలు, ఆహార తయారీ కేంద్రాల్లో తరచూ తనిఖీలు
-ప్రతి ఆహార వ్యాపారి తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ పొందాలి
-ఆహార తయారీలో పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి
-కమన్‌పూర్‌లో ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బేకరీ మూసివేత
-ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 10 ( తెలంగాణ పత్రిక )




జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఆదేశాల మేరకు జిల్లాలో ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, ఆహార తయారీ కేంద్రాలు, ఇతర ఆహార వ్యాపార సంస్థల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఆహార భద్రతా నిబంధనలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, స్వీట్స్ షాపులు, క్యాటరింగ్ సంస్థలు, ఇతర ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ పొందాలని సూచించారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ వివరాలను సంస్థలో వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని తెలిపారు. అనుమతి లేకుండా ఆహార వ్యాపారం నిర్వహించడం చట్టవిరుద్ధమని, తనిఖీల సమయంలో ఇటువంటి ఉల్లంఘనలు గుర్తిస్తే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఆహార తయారీలో పరిశుభ్రత తప్పనిసరి**

ఆహార పదార్థాలను తయారు చేసే ప్రాంతాలు, వంటగదులు, పాత్రలు, యంత్రాలు, పరికరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని అంకిత్ రెడ్డి సూచించారు. ఆహార తయారీలో పనిచేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, శుభ్రమైన దుస్తులు ధరించాలని తెలిపారు. ఆహార పదార్థాలపై ఈగలు, పురుగులు, దుమ్ము, ఇతర కాలుష్య కారకాలు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముడి పదార్థాలు, తయారైన ఆహార పదార్థాలను విడివిడిగా నిల్వ చేయాలని, నాణ్యత లేని లేదా పాడైన ముడి పదార్థాలను ఆహార తయారీలో ఉపయోగించరాదని తెలిపారు. గడువు ముగిసిన పదార్థాలు, ఫంగస్ పట్టిన లేదా చెడిపోయిన ఆహారాన్ని విక్రయించకూడదని స్పష్టం చేశారు. ఆహార పదార్థాలను సరైన ఉష్ణోగ్రత వద్ద భద్రపరచడంతో పాటు పరిశుభ్రమైన నీటిని మాత్రమే వినియోగించాలని సూచించారు.

**ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి**

వినియోగదారులకు విక్రయించే ఆహార పదార్థాలు తాజాగా, నాణ్యంగా ఉండేలా వ్యాపారులు బాధ్యత వహించాలని అంకిత్ రెడ్డి తెలిపారు. ప్యాక్ చేసిన ఆహార పదార్థాల విషయంలో తయారీ తేదీ, గడువు తేదీ, ఇతర తప్పనిసరి లేబులింగ్ వివరాలను నిబంధనల ప్రకారం ముద్రించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు.ఆహార తయారీ, నిల్వ, రవాణా, విక్రయాల ప్రతి దశలో నిర్దేశిత భద్రతా ప్రమాణాలను పాటించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా నాణ్యత లోపాలు చోటుచేసుకోకుండా వ్యాపారులు స్వయంగా నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. వినియోగదారుల ఆరోగ్యంతో ముడిపడి ఉన్నందున ఆహార భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు.

**కమన్‌పూర్‌లో నిబంధనలు పాటించని బేకరీ మూసివేత**

కమన్‌పూర్ మండల కేంద్రంలో ఎలాంటి ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ పొందకుండా ఆహార వ్యాపారం నిర్వహిస్తున్న ఒక బేకరీపై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకుని మూసివేశారు. బేకరీలో బ్రెడ్ తదితర ఆహార పదార్థాల తయారీ సమయంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం లేదని వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా బేకరీలో ఆహార తయారీ, పరిశుభ్రతకు సంబంధించిన పరిస్థితులను పరిశీలించడంతో పాటు విక్రయ కౌంటర్‌ను కూడా తనిఖీ చేయగా, ఫంగస్ పట్టిన బ్రెడ్ పదార్థం విక్రయానికి ఉంచినట్లు గుర్తించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ రిజిస్ట్రేషన్ లేదా లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించడం, ఆహార తయారీలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం, ఫంగస్ పట్టిన ఆహార పదార్థం విక్రయానికి ఉంచడం వంటి అంశాలను గుర్తించి బేకరీని మూసివేసినట్లు వెల్లడించారు.

**తరచూ తనిఖీలునిబంధనల అమలుపై పర్యవేక్షణ**

జిల్లాలో ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ హోటళ్లు, బేకరీలు, రెస్టారెంట్లు, స్వీట్స్ షాపులు, ఇతర ఆహార వ్యాపార సంస్థల్లో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నామని అంకిత్ రెడ్డి తెలిపారు. తనిఖీల సందర్భంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానం, తయారీ ప్రదేశాల పరిస్థితులు తదితర అంశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు.వ్యాపారులు అధికారులు తనిఖీలకు వచ్చే వరకు వేచి చూడకుండా ప్రతిరోజూ ఆహార భద్రతా ప్రమాణాలను పాటించేలా తమ సంస్థల్లో అంతర్గతంగా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు పాటిస్తూ ప్రజలకు సురక్షితమైన ఆహారం అందించేందుకు వ్యాపారులు సహకరించాలని, ఉల్లంఘనలు గుర్తించిన సందర్భంలో చట్టప్రకా రం చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జి అంకిత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఉద్యమ కెరటం చాకలి ఐలమ్మ



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 10 సెప్టెంబర్

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని వెల్కమ్ బోర్డు చౌరస్తాలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందు గుల గంగాధర్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.భూస్వామ్య దోపిడీ నిరంకుశత్వానికి ఎదురు నిలిచి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు, దొరల గడి లేని బద్దలు కొట్టి అణగారిన వర్గాల కు ఉద్యమ కెరటం చాకలి ఐలమ్మ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ తాహెర్ అలీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ పాసిల్ మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ కుమార్ ఆస్త్రగల బాలరాజు, పిల్లి కొట్టాల నాగరాజు , బాలరాజు యాదవ్ , సోషల్ మీడియా ఎండి మైసన్, మొండి పద్మారావు , నాగిరెడ్డి , శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# బీఆర్ఎస్ నాయకుడి తండ్రి బూర నారాయణ మృతి

-పార్థీవ దేహానికి నివాళులర్పించిన మండల నాయకులు.. కుటుంబ సభ్యులకు పరామర్శ



ఆత్మకూర్: సెప్టెంబర్ 10, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూర్ మండలం తిరుమలగిరి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బూర సాంబయ్య తండ్రి బూర నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఆత్మకూర్ మండల సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తిరుమలగిరి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బూర నారాయణ పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బూర సాంబయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నారాయణ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసేకరణపై డుప్పర్లలో గ్రామ సభ



బొంరాస్‌పేట్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 10

మండలం డుప్పర్ల గ్రామంలో మక్తల్--నారాయణపేట--కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూసేకరణకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ కోసం గ్రామ సభ నిర్వహించనున్నారు. తహసీల్దార్ బొంరాస్‌పేట్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 11న మధ్యాహ్నం 12 గంటలకు డుప్పర్ల గ్రామంలో ఈ గ్రామ సభ ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భూసేకరణకు సంబంధించిన అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత రైతులు, భూముల యజమానులు, గ్రామస్థులు గ్రామ సభకు హాజరై తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేయాలని అధికారులు కోరారు.